


మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 93 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | సోమవారం 7 ఏప్రిల్ 2025 | వెల : 2-00



## కూటమిలో కుంపట్లు

**ఎమ్మెల్సీ నాగబాబు పర్యటన.. టీడీపీ శ్రేణులపై కేసులు**

**ఎమ్మెల్సీ నాగబాబు పర్యటనలో భాగంగా గొల్లప్రోలు మండలం, చిన్న జగ్గంపేటలో టీడీపీ కార్యకర్తలు జనసేనకు వ్యతిరేకంగా నినాదాలు**

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మను ఆహ్వానించడం లేదంటూ ఆయన అభిమానులు,టీడీపీ శ్రేణులు ఆందోళన**

**తనను అడ్డుకుని మోటార్ సైకిల్ అద్దాలు పగలగొట్టారని టీడీపీ కార్యకర్తలపై జనసేన నేత మొయిళ్ళ నాగబాబు పోలీసులకు ఫిర్యాదు**

స్వర్ణసాగరం కాకినాడ

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ఎమెల్సీ నాగబాబు పర్యటన కూటమిలో కుంపట్లు రాజేస్తోంది. పిఠాపురంలో వరుస పర్యటనలు చేస్తున్న నాగబాబును టీడీపీ శ్రేణులు అడుగడునా అడ్డుకుంటున్నారు. ఈ తరుణంలో పిఠాపురంలో టీడీపీ కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. శనివారం ఎమ్మెల్సీ నాగబాబు పర్యటనలో భాగంగా గొల్లప్రోలు మండలం, చిన్న జగ్గంపేటలో టీడీపీ కార్యకర్తలు జనసేనకు వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. పలు అభివృద్ధి - మిగతా3లో

# వృద్ధిరేటులో ఏపీకి రెండో స్థానం

**ఏపీఏ 8.21%**

**ఏపీ రైజింగ్**

**తలసరి ఆదాయంలో మూడో స్థానం**

**కేంద్ర గణాంకాల శాఖ నివేదిక**

**రాష్ట్రం గాడిన పడింది**

**ఆంధ్రప్రదేశ్ ఈజ్ రైజింగ్ 'ఎక్స్'లో చంద్రబాబు హర్షం**

**జగన్ హయాంలో వృద్ధి రేటు 6.19 శాతమే**



స్వర్ణసాగరం అమరావతి

గత ఆర్థిక సంవత్సరం(2024-25)లో జీఎస్డీపీ వృద్ధిరేటులోనూ, తలసరి ఆదాయం పెరుగుదలలోనూ రాష్ట్రం విశేషంగా రాణించిందని కేంద్రం వెల్లడించింది. 8.21 శాతం వృద్ధి రేటుతో రాష్ట్రం రెండో స్థానంలో, తలసరి ఆదాయం వృద్ధిలో మూడోస్థానంలో నిలిచినట్లు కేంద్ర గణాంకాలు-కార్యక్రమాల అమలు శాఖ (ఎంవోఎస్పీఐ) తెలిపింది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రాష్ట్రం గాడిలో పడిందని, ఆత్మవిశ్వాసం పెంచేలా ఫలితాలు వస్తున్నాయని ఆదివారం 'ఎక్స్'లో తెలిపారు. 'ఆంధ్రప్రదేశ్ ఈజ్ రైజింగ్' అని వ్యాఖ్యానించారు. కంద్రం నివేదిక ప్రకారం.. వైసీపీ హయాంలో 2023-24లో వృద్ధిరేటు కేవలం 6.19 శాతమే ఉండగా.. 2024-25లో 8.21 శాతం సాధించి దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది.ఒక్క ఏడాదిలోనే 2.02 శాతం పెరిగింది. వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు, ఇంధన రంగం సహా పలు రంగాల్లో తీసుకొచ్చిన విధానాలతో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని సీఎం తెలిపారు. - మిగతా2లో

## లక్షలాదిమంది విశ్వాసం పొందిన ఘనత 'బీజేపీ'ది

- బీజేపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు చెప్పిన 'పవన్ కల్యాణ్'
- మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్ కృష్ణ అద్వానీ వంటి దూరదృష్టి గల నాయకుల నేతృత్వంలో బీజేపీ ప్రయాణం ప్రారంభమైందని వెల్లడి
- జాతీయ సేవ ప్రాతిపదికన రూపుదిద్దుకున్న ఒక ఆదర్శం, దేశవ్యాప్తంగా కోట్లాది మంది విశ్వాసాన్ని పొందిన పార్టీగా అభివృద్ధి చెందింది



స్వర్ణసాగరం, అమరావతి

దేశవ్యాప్తంగా లక్షలాది మంది విశ్వాసాన్ని పొందిన పార్టీగా భారతీయ జనతా పార్టీ అభివృద్ధి చెందిందని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ కితాబిచ్చారు. బీజేపీ46వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. బీజేపీ నేతలకు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్ కృష్ణ అద్వానీ వంటి దూరదృష్టి గల నాయకుల నేతృత్వంలో బీజేపీ ప్రయాణం ప్రారంభమైందని వెల్లడించారు. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో ప్రజాస్వామ్యబద్ధమైన ప్రత్యామ్నాయాన్ని - మిగతా3లో



## కార్యకర్తలే మా పార్టీకి వెన్నెముక

- బీజేపీ వ్యవస్థాపక దినోత్సవంలో ప్రధాని
- దేశ పురోగతికి, 'వికసిత్ భారత్' స్వప్నాన్ని సాకారం చేసుకునేందుకు మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాం
- దేశ ప్రజలు తమ పార్టీ సుపరిపాలన అజెండాను చూస్తున్నారు
- ఇటీవలి సంవత్సరాల్లో మేం సాధించిన విజయాల్లో ఇది ప్రతిబింబిస్తోంది
- లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నో విజయాలు సాధించాం

## ఒక్క అమరావతి రాజధానికే రూ.62వేల కోట్ల అప్పులా?

**అప్పులపై చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేయాలి.**

**వక్ఫ్ బిల్లుపై వైసీపీ సరే...టీడీపీ వైఖరేంటి?**

**పురంధేశ్వరి, పవన్ వ్యాఖ్యలు అర్థరహితం**

**విలేకరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**




స్వర్ణసాగరం విజయవాడ

దేశంలోని మతసంస్థలన్నిటిపైనా బీజేపీ పెత్తనం చెలాయించేందుకే ఈ రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ బిల్లును ముందుకు తెచ్చిందని, భవిష్యత్‌లో క్రైస్తవ ఆస్తులపైనా కన్నేసిందని, దేవాలయ భూములపైనా నిఘా ఉంచిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. బీజేపీతో దేశానికి పెను ప్రమాదం పొంచి ఉందని, బీజేపీ మతోన్మాద, రాజ్యాంగ విరుద్ధ చర్యలపై పెద్దఎత్తున ఆందోళనలకు సీపీఐ సిద్ధమైందన్నారు. ఈ నెల 13వ తేదీన విజయవాడలో సదస్సు జరగనుందని, దానికి ప్రముఖ నాయకులు హాజరవుతారని ఆయన వెల్లడించారు. విజయవాడ దాసరిభవన్‌లో ఆదివారం రామకృష్ణ విలేకరుల సమావేశాన్ని - మిగతా3లో

## కొందరు ఎప్పుడూ ఏడుస్తూనే ఉంటారు..



- స్టాలిన్‌కు మోదీ కౌంటర్
- కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు భారీగా నిధులు కేటాయిస్తోంది
- గతంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇచ్చాం
- రైల్వే ప్రాజెక్టులకు నిధులు గణనీయంగా పెంచాం"
- "తమిళనాడు అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

## సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీ



- ఎంఏ బేబీ పేరును పార్టీ కోఆర్డినేటర్ ప్రకాష్ కారత్ ప్రతిపాదించారు
- గత ఏడాది సెప్టెంబర్‌లో సీతారాం ఏచూరి మృతి అనంతరం ఆ పదవి ఖాళీగా ఉంది.
- నూతన ప్రధాన కార్యదర్శిగా కేరళ విద్యాశాఖ మాజీ మంత్రి ఎంఏ బేబీ ఎన్నిక
- మైనారిటీ కమ్యూనిటీ నుంచి సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తొలి నేత బేబీనే కావడం విశేషం.

# వృద్ధిరేటులో ఏపీకి రెండో స్థానం


-మొదటిపేజీ తరువాయి

ఇది రాష్ట్ర ప్రజల సమష్టి విజయమంటూ అందరికీ అభినందనలు తెలిపారు. బంగారు భవిష్యత్ కోసం కలిసి ప్రయాణాన్ని కొనసాగిద్దామని పిలుపిచ్చారు. 2024-25లో రాష్ట్రం 8.21 శాతం వృద్ధిరేటుతో రూ.8.65 లక్షల కోట్ల జీఎస్‌డీపీని సాధించిందని కేంద్రం తన నివేదికలో వెల్లడించింది. ప్రస్తుత ధరల ప్రకారం 12.02 శాతం వృద్ధిరేటుతో రూ.15.93 లక్షల కోట్ల జీఎస్‌డీపీ నమోదైంది. ఈ విభాగంలో 5వ స్థానంలో నిలిచింది. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 15.41 శాతం వృద్ధిరేటు నమోదైంది. వ్యవసాయ రంగంలో 22.98 శాతం, ఉద్యాన రంగంలో 21.29 శాతం నమోదైంది. పారిశ్రామిక రంగం ఇంకా స్తబ్ధుగానేఉంది. 6.4 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. నిర్మాణ రంగంలో 10.28 శాతం, ఉత్పాదకం-5.18 శాతం, సేవలు 11.82 శాతం, విద్య, ఆరోగ్యం-12.15 శాతం, వాణిజ్యం, హెూటళ్లు, ఇతర రంగాల్లో 11.58 శాతం వృద్ధి నమోదైంది. రియల్ ఎస్టేట్స్, ఇతర రంగాలు 11.22 శాతం నమోదు చేశాయి. 2024-25లో తలసరి ఆదాయంలో 11.89 శాతం వృద్ధి నమోదైంది. తలసరి రాబడి రూ.2,66,240కు చేరింది. ఇందులో రాష్ట్రం 3వ స్థానంలో నిలిచింది. తమిళనాడు, కర్ణాటక మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి.

**బాబు హయాంలో గతంలోనూ డబుల్ డిజిట్**

సీఎం చంద్రబాబు 15% వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం కృషిచేస్తున్నారు. గత ఏడాది జూన్‌లో సీఎంగా బాధ్యతలు చేపట్టాక తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు, సమస్యల పరిష్కారం.. 2019-24 మధ్య తలెత్తిన సమస్యల నుంచి రాష్ట్రం కోలుకోవడానికి దోహదపడ్డాయి. కేంద్ర గణాంకాల ప్రకారం.. ఆయన హయాంలోనే ఏపీ రెండు సార్లు డబుల్ డిజిట్ వృద్ధి రేటును నమోదుచేసింది. ఆయన సీఎంగా ఉన్నప్పుడు 2015-16లో 12.16్న, 2017-18లో 10.09% వృద్ధి రేటు సాధించినట్లు నివేదిక తెలిపింది.

అమెరికాతో మాట్లాడండి



## రొయ్యలకు సుంకం మినహాయించేలా చూడండి

**27% దిగుమతి సుంకంతో ఆక్వాకు నష్టం**

**ఆక్వా రైతాంగానికి అండగా నిలవాలి**

**ఏపీ జీడీపీలో మత్స్యరంగం కీలకం**

**కేంద్ర మంత్రి గోయల్‌కు సీఎం బాబు లేఖ**

భారత్ నుంచి వెళ్లే సముద్ర ఆహార ఉత్పత్తులపై 27్న దిగుమతి సుంకం విధించిన అమెరికా ప్రభుత్వంతో వెంటనే చర్చలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రప్రభుత్వానికి సూచించారు. సుంకాల జాబితా నుంచి రొయ్యల ఉత్పత్తులను మినహాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు ఆదివారం ఆయన లేఖ రాశారు. రాష్ట్ర జీడీపీలో మత్స్యరంగం కీలక భూమిక పోషిస్తోందని, అమెరికా సుంకాల కారణంగా ఆక్వా పరిశ్రమ నష్టపోతోందని తెలిపారు. ఈ సంక్షోభ సమయంలో రైతాంగానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. 'భారత్ నుంచి వెళ్లే సముద్ర ఆహార ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం 27% దిగుమతి సుంకం విధించింది. ఈనెల 5 నుంచే ఇది అమల్లోకి వచ్చింది. 2023-24లో మన దేశం నుంచి అమెరికాకు 2.55 బిలియన్ డాలర్ల విలువైన సముద్ర ఆహార ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. వీటిలో రొయ్యలే 92్న వాటాను కలిగి ఉన్నాయి. అమెరికాకు రొయ్యల ఎగుమతిలో కీలకమైన భారత్‌పై 27్న దిగుమతి సుంకం విధించిన కారణంగా ఆక్వా రైతాంగం నష్టపోతోంది. ఈక్వెడార్ వంటి ఎగుమతిదారులపై 10్న పన్ను మాత్రమే అమెరికా విధిస్తోంది. ఇది మన దేశానికి పరోక్షంగా నష్టం చేస్తూ, వారికి అనుకూలంగా మారుతోంది. దీనికి తోడు మన దేశ ఎగుమతి దారులు ఇప్పటికే 5.77్న కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ(సీవీడీ) భారాన్ని మోస్తున్నారు. అన్ని సుంకాలు కలుపుకొంటే ఈక్వెడార్‌కు, భారత్‌కు మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20్న ఉంటుంది. ఈ కారణంగా అమెరికాకు వెళ్లే అన్ని ఎగుమతుల పైనా ఈ భారం పడుతోంది.

గతంలో వచ్చిన ఆర్డర్లకు అనుగుణంగా ఇప్పటికే సేకరించిన ఉత్పత్తులు ప్యాకింగ్ చేసి కోల్డ్ స్టోరేజీలు, పోర్టుల్లో ఉన్నాయి. వీటిపై సుంకం భారం పడుతుంది. యూరోపియన్ యూనియన్‌లో భారత ఎగుమతిదారులు 50% తనిఖీ రేట్లు, 4-7% దిగుమతి సుంకంతో సహా నాన్ టారీఫ్ అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. వియత్నాం వంటి దేశాలు ఈయూతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్- ఎఫ్‌టీఏ) కింద జీరో డ్యూటీ పొందాయి. ఈ కారణంగా వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ మార్కెట్‌ను సమర్థవంతంగా ఆక్రమిస్తున్నాయి.వియత్నాం, థాయ్‌లాండ్, జపాన్ మార్కెట్లు భారత్ నుంచి సీ ఫుడ్‌ను కొనుగోలు చేసి, వాటిని ప్రాసెస్ చేసి, అమెరికాకు ఎగుమతి చేస్తాయి. అయితే నేడు తుది ఉత్పత్తులపై విధించిన అధిక ట్యాక్సుల కారణంగా ఆ దేశాలు కూడా మనకు ఇచ్చిన ఆర్డర్లను రద్దు చేస్తున్నాయి. ఏపీలో శీతల గిడ్డంగులు కూడా నిండిపోవడంతో చేతికి వచ్చిన ఆక్వా పంట ఎక్కడ ఉంచాలో తెలియని గందరగోళ పరిస్థితిలో రైతాంగం ఉంది. 27్న సుంకాల కారణంగా రైతుల నుంచి పంట సేకరించడం ఎగుమతిదారులు నిలిపివేశారు. ఈ పరిణామాలు ఏపీ ఆక్వా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టి వేస్తున్నాయి. ఆక్వా రైతులు, హేచరీలు, ఫీడ్ మిల్లులు, ప్రాసెసర్లు, ఎగుమతిదారులు.. ఇలా అందరికీ సమస్యలు వచ్చాయి' అని పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరిపి, సుంకాల నుంచి రొయ్యల ఉత్పత్తులను మినహాయింపు జాబితాలో చేర్చడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. 'సకాలంలో మీరు జోక్యం చేసుకుని, సమస్యను పరిష్క రించడం వల్ల ఆక్వా రంగంపై ఆధారపడి బతుకుతున్న లక్షలాది మంది జీవనోపాధిని కాపాడవచ్చు' అని చంద్రబాబు పేర్కొన్నారు.

**నేడు రాష్ట్రస్థాయి సమావేశం: మత్స్యశాఖ కమిషనర్**

అమెరికా నిర్ణయాలతో ఆక్వా రంగం ఎదుర్కోనున్న ఇబ్బందులపై ఇప్పటికే దృష్టిసారించామని, వీటిపై చర్చించడానికే సచివాలయం వేదికగా సోమవారం రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు మత్స్యశాఖ కమిషనర్ రమాశంకర్‌నాయక్ చెప్పారు. బాపట్లలో ఆయన ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. రొయ్యల అమెరికా విధిస్తున్న అదనపు సుంకాలతో రైతుల్లో గందరగోళం నెలకొందన్నారు. క్షేత్రస్థాయి అధికారులతోపాటు ఆయా కంపెనీల ప్రతినిధులను కూడా భాగస్వాములుగా చేసి ఆక్వా రంగం పురోగమనానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తామని తెలిపారు. అమెరికా తీసుకుంటున్న నిర్ణయాలకు విరుగుడుగా వేరే దేశాలకు ఆక్వా ఉత్పత్తులు ఎగుమతి చేయడానికి ఉన్న అవకాశాలను ప్రభుత్వం పరిశీలించి, ఆక్వా రంగానికి అన్ని విధాలుగా భరోసా కల్పించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

# సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీ



**మదురై:** సీపీఎం నూతన ప్రధాన కార్యదర్శిగా కేరళ విద్యాశాఖ మాజీ మంత్రి ఎంఏ బేబీ ఎన్నికయ్యారు. మూడేళ్లకు ఒకసారి జరిగే సీపీఎం మహాసభలు తమిళనాడులోని మదురైలో ఆదివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ఆయనను పార్టీ కొత్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఎంఏ బేబీ పేరును పార్టీ కోఆర్డినేటర్ ప్రకాష్ కారత్ ప్రతిపాదించారు. గత ఏడాది సెప్టెంబర్‌లో సీతారాం ఏచూరి మృతి అనంతరం ఆ పదవి ఖాళీగా ఉంది. తాత్కాలికంగా కారత్ ఆ పదవిని నిర్వహిస్తూ వచ్చారు. మైనారిటీ కమ్యూనిటీ నుంచి సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తొలి నేత బేబీనే కావడం విశేషం. కొల్లాం జిల్లా ప్రక్కులాంలో జన్మించిన బీఏ బేబీ (70) కేరళ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ)తో ప్రారంభించి ఆ తర్వాత జాతీయ అధ్యక్షుడు అయ్యారు. ఆ తర్వాత పార్టీ యూత్ వింగ్ డీవైఎఫ్ఐలో పనిచేశారు. 1986 నుంచి 1998 వరకూ సీపీఎం రాజ్యసభ సభ్యుడిగా ఆయన సేవలందించారు. ఎమర్జెన్సీ కాలంలో విద్యార్థులను, యువతను సమీకరించి జైలుశిక్ష కూడా అనుభవించారు. 2006లో కేరళలోని కుందర నుంచి తొలిసారి ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. 2006 నుంచి 2011 వరకూ వీఎస్ అచ్యుతానంద్ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. 2011లో తిరిగి కుందర నియోజకవర్గం నుంచే తిరిగి గెలుపొందారు. 2012 నుంచి సీపీఎం పొలిట్ బ్యూరోలో కొనసాగుతున్నారు. కాగా, 2014 లోక్‌సభ ఎన్నికల్లో కొల్లాం నుంచి పోటీ చేసి ఓడిపోయారు.

# కార్యకర్తలే మా పార్టీకి వెన్నెముక..



దేశంలోని ప్రజలందరూ బీజేపీ సుపరిపాలనను చూస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇటీవల పార్టీ సాధించిన అనేక చారిత్రాత్మక విజయాల్లో ఇది ప్రతిబింబిస్తోందని తెలిపారు. బీజేపీ 45వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆయన శుభాకాంక్షలు చెప్పారు. దేశ పురోగతికి, 'వికసిత్ భారత్' స్వప్నాన్ని సాకారం చేసుకునేందుకు మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నామని ప్రధాని చెప్పారు. కార్యకర్తలే తమ పార్టీకి వెన్నెముకని, వారి శక్తి, ఉత్సాహం ప్రేరణాదాయకమని ప్రధాని మోదీ అన్నారు. కొన్ని దశాబ్దాలుగా పార్టీ బలోపేతం కోసం తమ జీవితాలను అంకితం చేసినవారి సేవలు మరువలేనివని చెప్పారు. దేశ ప్రజలు తమ పార్టీ సుపరిపాలన అజెండాను చూస్తున్నారని, ఇటీవలి సంవత్సరాల్లో మేం సాధించిన విజయాల్లో ఇది ప్రతిబింబిస్తోందని తెలిపారు. లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నో విజయాలు సాధించామన్నారు. సమాజ సర్వతోముఖాభివృద్ధి దిశగా తమ ప్రభుత్వాలు సేవ చేస్తుంటాయని ప్రధాని ట్వీట్ చేశారు. కాగా బీజేపీని 1980లలో స్థాపించారు. 1984లో జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ కేవలం రెండు లోక్‌సభ స్థానాలను మాత్రమే గెలుచుకుంది. అయితే ఆ తర్వాత అటల్ బిహారీ వాజ్‌పేయీ, ఎల్‌కే అద్వానీల నాయకత్వంలో అంచెలంచెలుగా ఎదిగింది. ఆ విధంగా 1990లలో మిత్రపక్షాలతో కలిసి అధికారంలోకి వచ్చింది. అనంతరం 2014 నుంచి ప్రధాని మోదీ నేతృత్వంలో వరుసగా మూడోసారి కేంద్రంలో కొలువుదీరింది. కాగా పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రి అమిత్ షా సైతం శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు.

## కొందరు ఎప్పుడూ ఏడుస్తూనే ఉంటారు



**రామేశ్వరం:** కొంతమందికి కారణం లేకుండానే ఎప్పుడూ ఏడ్చే అలవాటు ఉంటుందంటూ తమిళనాడు సీఎం స్టాలిన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. తమిళనాడులోని రామేశ్వరంలో జరిగిన బహిరంగ సభ వేదికగా ఆయన ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సీఎం స్టాలిన్ చేసిన ఆరోపణలను ఆయన ఖండిస్తూ.. కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు భారీగా నిధులు కేటాయిస్తోందని, గతంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇచ్చామని తెలిపారు. త్రిభాషా విధానంపై స్టాలిన్ వ్యాఖ్యలకు మోదీ కౌంటర్ ఇస్తూ.. తమిళ నాయకులు నాకు లేఖలు రాస్తుంటారు. ఒక్కరు కూడా మ్రాతభాష తమిళంలో సంతకం చేయరు. తమిళ భాషను గౌరవించండి.. తమిళంలో సంతకం చేయండి. చాలా రాష్ట్రాల్లో మ్రాతభాషలో వైద్య విద్యా బోధన జరుగుతోంది. తమిళనాడులోనూ తమిళంలో వైద్య విద్యను అందించాలి. గత దశాబ్దంలో తమిళనాడు అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు కేటాయించాం. రైల్వే ప్రాజెక్టులకు నిధులు గణనీయంగా పెంచాం" అని మోదీ చెప్పారు. "తమిళనాడు అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది. 2014 నుంచి అధికంగా తమిళనాడుకు ఇచ్చాం. 2014కు ముందు రైల్వే ప్రాజెక్టుకు ఏటా రూ.900 కోట్లు మాత్రమే వచ్చేవని, ఈ ఏడాది తమిళనాడు రైల్వే బడ్జెట్ రూ.6,000 కోట్లకు పైగా ఉందన్నారు. అభివృద్ధి చెందిన భారత్‌లో తమిళనాడు పాత్ర చాలా గొప్పదన్న మోదీ.. ఈ రాష్ట్రం ఎంత బలంగా ఉంటే మన దేశం అంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రధాని మోదీ అన్నారు.

## 131 రోజుల తర్వాత.. నిరాహార దీక్ష విరమించిన రైతు నాయకుడు జగ్జీత్ సింగ్



**చండీగఢ్:** పంజాబ్‌కు చెందిన రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్వాల్ 131 రోజుల తర్వాత నిరాహార దీక్షను విరమించారు. అయితే డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని రైతు సంఘాలను కోరారు. పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)పై చట్టపరమైన హామీ, ఇతర రైతు సమస్యలపై కేంద్ర ప్రభుత్వం చర్యల కోసం గత ఏడాది నవంబర్ 26న జగ్జీత్ సింగ్ దల్వాల్ నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. అయితే ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో రైతు సంఘాలు ఆందోళన చెందాయి. ఈ నేపథ్యంలో ఫతేగఢ్ సాహిబ్ జిల్లాలోని సిర్హింద్‌లో కిసాన్ మహాపంచాయత్ నిర్వహించారు. జగ్జీత్ సింగ్ దల్వాల్ నిరాహార దీక్ష ముగించాలని రైతుల సమావేశంలో కోరారు. ఈ నేపథ్యంలో శనివారం హాస్పిటల్ నుంచి ఇంటికి చేరుకున్న జగ్జీత్ సింగ్ దల్వాల్, రైతుల విన్నపం మేరకు ఆమరణ నిరాహార దీక్షను ఆదివారం ముగించారు. అయితే డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని రైతు సంఘాలను ఆయన కోరారు. మరోవైపు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు కూడా నిరాహార దీక్షను విరమించాలని జగ్జీత్ సింగ్ దల్వాల్‌ను శనివారం కోరారు. రైతుల డిమాండ్లపై రైతు సంఘాల ప్రతినిధులతో మే 4న కేంద్ర ప్రభుత్వం చర్చలు జరుపుతుందని బిట్టు హామీ ఇచ్చారు. 'మీ ఆరోగ్యం చాలా ముఖ్యం. పంజాబ్ ప్రజలకు మీ జీవితం విలువైనది. రైతులు, రైతు కూలీల పోరాటానికి మీ నాయకత్వం ఎల్లప్పుడూ అవసరం' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

## ప్రధాని పంబన్ కార్యక్రమానికి సీఎం స్టాలిన్ గైర్హాజరు.. డీలిమిటేషన్‌పై హామీ ఇవ్వాలని డిమాండ్



**చెన్నై:** తమిళనాడులోని రామేశ్వరంలో కొత్తగా నిర్మించిన పంబన్ రైల్వే బ్రిడ్జిని ప్రధాని మోదీ ఆదివారం ప్రారంభించారు. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పాల్గొన్న ఈ కార్యక్రమానికి సీఎం ఎంకే స్టాలిన్ గైర్హాజరయ్యారు. అయితే న్యాయమైన డీలిమిటేషన్‌పై ప్రధాని హామీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం ఒక కార్యక్రమంలో సీఎం స్టాలిన్ మాట్లాడారు. ప్రతిపాదిత డీలిమిటేషన్ కసరత్తుపై తమిళనాడు ప్రజలు భయాందోళనలు చెందుతున్నారని తెలిపారు. కాగా, తమిళనాడు ప్రజల భయాలను పోగొట్టేందుకు ప్రధాని మోదీ హామీ ఇవ్వాలని ఎంకే స్టాలిన్ డిమాండ్ చేశారు. 'తమిళ గడ్డపై నిలబడి, ప్రధాని స్పష్టమైన హామీ ఇవ్వాలి. తమిళనాడుతో సహా జనాభా పెరుగుదలను విజయవంతంగా నియంత్రించిన ఇతర రాష్ట్రాలకు రాబోయే డీలిమిటేషన్ కసరత్తులో ఎలాంటి జరిమానా విధించకూడదు. పార్లమెంటు సీట్లలో రాష్ట్రాల వాటా చెక్కుచెదరకుండా చూడాలి. న్యాయమైన డీలిమిటేషన్ విధానంపై పార్లమెంట్‌లో తీర్మానం చేయాలి' అని అన్నారు. ప్రధాని మోదీ దీని గురించి బహిరంగంగా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



## ఒక్క అమరావతి రాజధానికే

# రూ.62వేల కోట్ల అప్పులా..?

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేసినప్పటికీ.. పట్టు విడవకుండా, ఈ బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు సుప్రీం కోర్టుకు వెళ్లేందుకు నిర్ణయంచాయని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 ప్రకారం ఏ మత సంస్థకైనా సరే..తమ వ్యవహారాలను వారే స్వయంగా వ్యవహరించుకునేలా స్వేచ్ఛ కల్పించగా...దానికి విరుద్ధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం..పెత్తనం చేయడానికి, అన్యమతస్తులను అందులో భాగస్వామ్యం చేయడానికి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. అది..అంతటితోనే ఆగబోదనీ, ఖచ్చితంగా క్రైస్తవ ఆలయాలపైన, ఆస్తులపైన, మత వ్యవహారాలపైన దాడులు చేస్తారని, ఇదే ధోరణితో ముందుకు పోతారని, దేవాలయ భూములపైనా ఇదే కార్యక్రమాలు చేపడతారని ఆ రోజే కమ్యూనిస్టు పార్టీలు, కాంగ్రెస్ చెప్పాయని గుర్తుచేశారు. లోక్‌సభ, రాజ్యసభలో ఈ బిల్లు పాసైన వెంటనే..ఆరెస్సెస్ నిర్వహించే ఆర్గనైజర్ పత్రికలో...'ప్రభుత్వ ఆస్తుల తర్వాత దేశంలో కేథలిక్ చర్చిలకు చెందిన 7కోట్ల హెక్టార్ల భూమి.. బ్రిటీష్ వారి ద్వారా లీజుకు వచ్చాయని, అత్యధిక భూములు వక్ఫ్ ఆస్తులు కాదనీ, కేథలిక్ భూములనీ రాసిందన్నారు. దీని ఆధారంగా తర్వాత అడుగు..క్రైస్తవ భూముల స్వాధీనానికి మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మత సంస్థల వ్యవహారంలో జోక్యం చేసుకోవడానికి వారు కృతనిశ్చయంతో ముందుకు పోతున్నారని మండిపడ్డారు.

### మైనార్టీల మనోభావాలు దెబ్బతీసేలా పురంధీశ్వరి వ్యాఖ్యలు..

వక్ఫ్ అమెండ్‌మెంట్ బిల్లును..ఎవరూ చేయలేకపోయారని, అది ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ మాత్రమే చేయగలిగారని, వాటితోపాటు త్రిబుల్ తలాక్, ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామాలయమంటూ బీజేపీ అధ్యక్షురాలు పురంధీశ్వరి చేసిన వ్యాఖ్యలు..మైనార్టీ మతస్తుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని రామకృష్ణ తూర్పారబట్టారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లల్లో దేశానికిగానీ, కనీసం ఒక్క హిందువులకుగానీ మేలు చేసిన అంశమేమిటో చెప్పాలంటూ ఆమెను సూటిగా రామకృష్ణ ప్రశ్నించారు. 2014 ఎన్నికల్లో ప్రస్తావించిన అంశాల్లో ఒక్కటైనా చేశారా?, రైతుల సంక్షేమం కోసం ఏం చేశారని నిలదీశారు. ఈ మోదీ పరిపాలనలో లక్షా 474మంది రైతులు, కూలీలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, దానిపై మీ దగ్గర జవాబేదీనీ ప్రశ్నించారు. పెరిగిన ధరలు తగ్గించలేకపోయారని, ఏడాదికి 2కోట్ల ఉద్యోగాల హామీ అటకెక్కిందని, విదేశాల్లో ఉండే బ్లాక్‌మనీని వెనక్కి రప్పిస్తామని చెప్పి..తుదకు వారితో లాలూచీ పడుతున్నారని మండిపడ్డారు. వక్ఫ్ బిల్లుకు వైసీపీ ఎంపీలు లోక్‌సభలో వ్యతిరేకంగాను, రాజ్యసభలో అనుకూలంగాను చేశారంటూ పురంధేశ్వరి వ్యంగ్యంగా మాట్లాడటాన్ని తప్పుపట్టారు. బీజేపీ నేతలు..వైసీపీ ఎంపీలతో మాట్లాడటంతోనే ఈ రకంగా



వైసీపీతో లోపాయికారిక ఒప్పందాలు పెట్టుకుని..మళ్లీ దీనిపై పురంధేశ్వరి మీడియా ముఖంగా వ్యాఖ్యానించడం అర్ధరహితమని ఖండిరచారు. పురంధేశ్వరి బీజేపీ స్టాండ్ చెప్పగా..అసలు టీడీపీ స్టాండ్ ఏమిటనేదీ అర్థం కావడంలేదన్నారు. వైసీపీ లోక్‌సభలో వ్యతిరేకంగాను, రాజ్యసభలో అనుకూలంగాను ఓటేసిందని, దీంతో ముస్లింలకు ద్రోహం చేసిందంటూ టీడీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారన్నారు. కనీసం లోక్‌సభలోనైనా వైసీపీ వ్యతిరేకించగా... టీడీపీ లోక్‌సభలోను, రాజ్యసభలోను వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటేశారని, అది ముస్లింలకు ద్రోహం చేసినట్లు కాదా? అనేదీ వారు గుర్తెరగాలన్నారు. పవన్ కల్యాణ్..పేద ముస్లింల అభివృద్ధి కోసమే ఈ బిల్లు తెచ్చినట్లు వ్యాఖ్యానించారని, పవన్‌కు స్క్రిప్టు రాసిన వారు..ఈ విషయాన్ని కనిపెట్టాడని, ఆయన్ని అభినందించాలంటూ ఎద్దేవా చేశారు.

### ఏపీ అప్పులపాల్జేసిన చంద్రబాబు

అమరావతి రాజధాని 'స్వయం సమృద్ధి రాజధాని, దానంతట అదే అభివృద్ధి చెందుతుందని అబద్దాలు ప్రచారం చేసి..ఇప్పుడు రూ.62వేల కోట్లు అప్పులు తెస్తున్నారంటే..దీనిపై ఖచ్చితంగా చర్చించాలని, ఈ అప్పులపై సీఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేయాలని, అఖిలపక్షంతో సమావేశం ఏర్పాటు చేయాలని సీపీఐ తరపున రామకృష్ణ డిమాండ్ చేశారు. నాడు చంద్రబాబు అధికారంలో లేనప్పుడేమో..రాష్ట్రాన్ని వైఎస్ జగన్ అప్పులపాల్జేశారని, రాష్ట్రం శ్రీలంకలా తయారవుతుందని ప్రచారం చేశారని రామకృష్ణ గుర్తుచేశారు. ఇప్పుడు చంద్రబాబు అధికారంలోకి వచ్చిన..పది నెలల్లో మీరు చేస్తున్నదేమిటి?, అసలు మీ ట్రాక్ రికార్డు ఏమిటని ప్రశ్నించారు. ఏప్రిల్ 1వ తేదీన ఆర్థిక సంవత్సరం ప్రారంభం కాగా, 3వ తేదీన కల్లా రూ.5,760 కోట్లు అప్పులు తెచ్చారన్నారు. గత ఆర్థిక సంవత్సరమంతా రూ.90 వేల కోట్ల వరకు అప్పులు చేశారని, బడ్జెట్టు సైతం అప్పులమయమేనని వివరించారు. ఏపీఐఐసీ, మార్క్‌ఫెడ్, ఆంధ్రప్రదేశ్ మినరల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్, మార్క్‌ఫెడ్, ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్..అన్ని కార్పొరేషన్ల పేరుతో బడ్జెటేతర అప్పులు తెచ్చి..మొత్తం రాష్ట్రాన్ని అప్పులపాల్జేస్తున్నారని మండిపడ్డారు. నాడు వైఎస్ జగన్ ప్రభుత్వం కంటే..చంద్రబాబు వేగంగా అప్పులు చేస్తున్నారని తూర్పారబట్టారు. అప్పులు చేయడమే సింగిల్ అజెండాగా పెట్టుకున్నారని, ప్రజలపై భారం మోపుతున్నారన్నారు. అమరావతి రాజధాని పేరుతో ఇప్పటివరకు హడ్కో 11వేల కోట్లు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, ప్రపంచ బ్యాంకు నుంచి రూ.15వేల కోట్లు, తాజాగా జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ సంస్థతో రూ.5వేల కోట్లు అప్పులు...ఇలా మొత్తంగా రూ.31వేల కోట్లు తెస్తున్నారన్నారు. ఇవి చాలవనే రీతిలో ఇటీవల సీఎం చంద్రబాబు నివాసంలో జరిగిన ఏపీ సీఆర్డీఏ సమావేశంలో..మొత్తం రూ.62 వేల కోట్లకుగాను రాజధాని పనులకు టెండర్లు పిలిచినందును మరో రూ.31వేల కోట్ల అప్పులు తేవాలని నిర్ణయించడాన్ని రామకృష్ణ తప్పుపట్టారు. ఒక్క అమరావతి రాజధాని కోసమే రూ.62వేలకోట్ల అప్పులు తెస్తున్నారని, ఇలా అప్పులు తేవడం ప్రపంచంలో ఎక్కడైనా జరిగిందేమో..నాకైతే తెలియదని, దీన్ని ప్రజలు ఎలా అర్థం చేసుకోవాలని రామకృష్ణ ధ్వజమెత్తారు. నాడు అమరావతి రాజధానికి గ్రాంట్ ఇస్తామనే రీతిలో కేంద్ర ప్రభుత్వం చెప్పిందనీ, పురంధేశ్వరీ మాట్లాడారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు

# అనిల్ యాదవ్ గాయబ్

**నెల్లూరు :** నెల్లూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ ఎక్కడా..? వైసీపీలో ఫైర్ బ్రాండ్‌గా ఉన్న నేత ఎప్పుడెందుకు సైలెంట్ అయ్యారు. పార్టీకి దూరంగా ఉంటున్నారా.. క్యాడర్‌కి కటీఫ్ చెప్పేశారా. నో పాలిటిక్స్.. ఓన్లీ బిజినెస్ అంటూ అనిల్ తిరుగుతున్నారనే గాసిప్స్ చక్కర్లు కొడుతున్నాయి. పార్టీలో నెంబర్-2 గా వ్యవహరించిన వారు సైతం పక్కకు తప్పుకున్నారు. ఇదే క్రమంలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఎక్కడ అనే క్వశ్చన్ ఏపీ పొలిటికల్ సర్కిళ్లలో బిగ్ సౌండ్ చేస్తోంది.మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ అంటే ఫైర్ బ్రాండ్. ఆయన అధికారంలో ఉన్నప్పుడు మైక్ పట్టుకుంటే అంతే సంగతీ.. ఆయన అగ్రెసివ్‌నెస్‌కి సపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండేది. ఎవరైనా తమ పార్టీ అధినేత జగన్‌ను విమర్శిస్తే.. అనిల్‌కుమార్ యాదవ్ మైకాసురుడైపోయేవాడు. అనిల్ వరుస కౌంటర్లతో రాజకీయాన్ని హీటు పుట్టించేవారు. కానీ ఇప్పుడు అనిల్ అడ్రెస్ కూడా తెలియడం లేదనే గాసిప్స్ నెల్లూరు పాలిటిక్స్‌లోచక్కర్లు కొడుతున్నాయి.వైసీపీ అధినేత జగన్‌కు వీర విధేయుడుగా పేరు తెచ్చుకున్న అనిల్ కుమార్ యాదవ్.. అనూహ్యంగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. కార్పొరేటర్‌గా ఉన్న తన బాబాయ్ చనిపోవడంతో ఆ స్థానానికి జరిగిన బైఎలెక్షన్‌లో పోటీ చేసి విజయం సాధించారు అనిల్. ఆ తర్వాత 2009లో ఎమ్మెల్యేగా పోటీ



చేసి ఓడిపోయారు. 2014, 2019లలో వైసీపీ నుంచి నెల్లూరు సిటీ తరపున నెగ్గిన అనిల్ కుమార్ తన ఫైర్ బ్రాండ్ ఇమేజ్ తోనే పార్టీలో పలుకుబడి సాధించారు. ఆయన 2014 నుంచి 2019 మధ్య అసెంబ్లీ లోపలా బయటా వైసీపీ తరపున గట్టిగానే వాయిస్ వినిపించారు. ఇక 2019లో ఆయనకు జగన్ మార్క్ సామాజిక సమీకరణలతో మంత్రి పదవి దక్కింది. అనిల్ కుమార్ యాదవ్ బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో కొందరు రెడ్డి సామాజికవర్గ ఎమ్మెల్యేలు దూరంగా ఉండేవారు. దీంతో రెడ్ల ఎమ్మెల్యేలు, అనిల్ మధ్య గ్యాప్ పెరిగింది. దీంతో జిల్లాకు చెందిన పలువురు నేతలు ఆయనకు దూరమయ్యారు. మూడేళ్ల తర్వాత అనిల్ కుమార్ స్థానంలో కాకాని గోవర్ధన్ రెడ్డికి మంత్రి పదవి దక్కింది. అప్పటి నుంచి జిల్లాలో పార్టీ నేతలు.. అనిల్‌కు మధ్య అంతరం మరింత తీవ్రమైందిఈ సమయంలో జిల్లాలో తెల్లరాయి తవ్వకాలు.. అమ్మకాలకు సంబంధించి అనిల్‌కు బాధ్యతలు అప్పగించడంపై వైసీపీ నేతలు? పార్టీ అధిష్టానం దగ్గర తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారట. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అనిల్ కుమార్ యాదవ్‌ను నెల్లూరు సిటీ నుంచి తప్పించి నరసరావుపేటకు షిఫ్ట్ చేశారు. దీంతో అనిల్‌ను జిల్లా నుంచి పంపించేశామని?అప్పట్లో కొందరు వైసీపీ నేతలు పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. అప్పుడు అయిష్టంగానే అనిల్ ఎంపీగా పోటీ చేసినట్లు ప్రచారం ఉంది. అందుకే ఓడిపోవడంతో పొలిటికల్ గా సైలెంట్ అయినట్లు నెల్లూరులో గుసగుసలు వినిపిస్తుంటాయి.అనిల్ కుమార్ యాదవ్ నరసరావుపేటకు షిఫ్ట్ అయినా.. నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గ సీటును మాత్రం తన అనుచరుడైన ఖలీల్ అహ్మద్ ఇప్పించుకున్నారు. ఈ నిర్ణయంపై అప్పటి వైసీపీ నేత? వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఆ తర్వాత అనిల్ ఓడిపోవడం, వైసీపీ ప్రభుత్వం గద్దె దిగిపోవడంతో ఆయన సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఆయన ప్లేస్‌లో నెల్లూరు సిటీ ఇన్‌చార్జిగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిని నియమించింది పార్టీ హైకమాండ్. అనిల్ కుమార్ యాదవ్ టచ్‌లోకి రాకపోవడంతో ఆయన వర్గీయులంతా ఇప్పుడు చంద్రశేఖర్ రెడ్డితోనే ఉంటున్నారు.

## కూటమిలో కుంపట్లు

-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మను ఆహ్వానించడం లేదంటూ ఆయన అభిమానులు,టీడీపీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. దీంతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ తరుణంలో తనను అడ్డుకుని మోటార్ సైకిల్ అద్దాలు పగలగొట్టారని టీడీపీ కార్యకర్తలపై జనసేన నేత మొయిళ్ళ నాగబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే సంఘటనలో తమ విధులకు ఆటంకం కల్పించారని టీడీపీ కార్యకర్తలపై పిఠాపురం అడిషనల్ ఎస్సై జానీ భాష మరో ఫిర్యాదు చేశారు. ఈ రెండు ఫిర్యాదులపై గొల్లప్రోలు పోలీసులు వేరు వేరుగా కేసులు నమోదు చేశారు. అంతకుముందు పిఠాపురంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కుమారపురంలో సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలకు ఎమ్మెల్సీ నాగబాబు రాగా.. టీడీపీ, జనసేన కార్యకర్తలు బలాబలాలు ప్రదర్శించుకున్నారు. జై వర్మ, జై టీడీపీ అంటూ తెలుగుదేశం కార్యకర్తలు నినాదాలు చేయగా.. ప్రతిగా జై జనసేన, జై పవన్ అంటూ జనసైనికులు నినాదాలు చేశారు. సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలకు వర్మకు ఆహ్వానం లేదంటూ టీడీపీ నాయకులు ఆరోపించారు. ఈ తరుణంలో టీడీపీ కార్యకర్తలపై కేసులు నమోదు చేయడంతో పిఠాపురం కూటమిలో నాగబాబు పర్యటన కుంపట్లు రాజేస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## లక్షలాదిమంది విశ్వాసం పొందిన ఘనత 'బీజేపీ'ది..

-మొదటిపేజీ తరువాయి

అందించాలనే లక్ష్యంతో ఈ పార్టీ ఏర్పడిందని తెలిపారు. జాతీయ సేవ ప్రాతిపదికన రూపుదిద్దుకున్న ఒక ఆదర్శం, దేశవ్యాప్తంగా కోట్లాది మంది విశ్వాసాన్ని పొందిన పార్టీగా అభివృద్ధి చెందిందని కొనియాడారు. నేడు జేపీ నడ్డా నాయకత్వంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హెూం మంత్రి అమిత్ షా వ్యూహాత్మక ముందు చూపుతో, బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించింది.కేంద్రంలో వరుసగా మూడు పర్యాయాలు సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ శుభ సందర్భంలో, బీజేపీ జాతీయ నాయకత్వానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరికి, దేశ నిర్మాణానికి అంకితమైన కార్యకర్తలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.


## స్టీల్ ప్లాంట్ నుంచి 3,823 ఉద్యోగులు తొలగింపు

### సమ్మెకు సిద్ధమౌతున్న కార్మిక సంఘాలు

**విశాఖపట్టణం :** వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు విషయంలో యాజమాన్యం వెనక్కి తగ్గడం లేదు. దశలవారీగా తొలగిస్తున్నారు. ఇప్పటి వరకు రెండు దశల్లో 2,603 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారు. ఇప్పటకే 1,223 మంది పర్మినెంట్ ఉద్యోగులు వీఆర్ఎస్ తీసుకున్నారు.రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగ సంస్థ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ –ఆర్ఐఎన్ఎల్) ప్రైవేటీకరణ పనులు చకచక జరుగుతున్నాయి. ఒకపక్క అధికార టీడీపీ నేతలు ప్రైవేటీకరణ కాదని చెబుతున్నారు. కానీ మరోవైపు వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో చోటు చేసుకున్న పరిణామాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అనుకూల విధానాలు అమలు జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు జరుగుతోంది. పర్మినెంట్ ఉద్యోగులను వీఆర్ఎస్ ద్వారా ఇంటికి పంపించే చర్యలు చేపడుతున్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో మూడు నెలలకు 1,400 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించాలని, అలా ఏడాదికి 5,600 మంది ఉద్యోగులను తొలగించాలని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగానే గతంలో 1,100 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించగా, తాజాగా మరో 1,503 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను ఇంటికి పంపారు. మరో 440 మంది కాంట్రాక్ట్ కార్మికులను రెన్యూవల్ చేయకుండా బయట ఉంచారు. వారిని విధుల్లోకి తీసుకోవాలని రీజినల్ లేబర్ కమిషనర్ వద్ద చర్చలు కొనసాగుతున్నాయి.ఉక్కు మంత్రిత్వ శాఖ నుంచి యాజమాన్యంపై రోజు రోజుకు పెరుగుతున్న ఒత్తిడి కారణంగా.. ప్రతిరోజూ వందల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగిస్తున్నారు. మొదటిలో మెడికల్ ఫిట్‌నెస్ లేనివారిని, 55 ఏళ్ల పైబడినవారిని తొలగించాలని యాజమాన్యం నిర్ణయించింది. అందుకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది. స్టీల్‌ప్లాంట్‌లో దాదాపు 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, దాదాపు 10,000 మంది పర్మినెంట్ ఉద్యోగులు ఉన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో ఇప్పటి వరకు 2,603 మందిని తొలగించారు. పర్మినెంట్ ఉద్యోగుల్లో 1,223 మంది వీఆర్ఎస్ తీసుకున్నారు.ఇలా దశలవారీగా కాంట్రాక్ట్ ఉద్యోగులు, పర్మినెంట్ ఉద్యోగులు సంఖ్యను తగ్గిస్తున్నారు. ఉద్యోగుల సంఖ్య తగ్గుదల స్టీల్ ఉత్పత్తిపై ప్రభావం చూపుతుందని, ఇప్పటికే సెయిల్‌తో పోల్చితే వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగులు తక్కువగా ఉన్నారని ఉద్యోగ, కార్మిక సంఘాల నేతలు పేర్కొంటున్నారు. ఇప్పుడు ఉద్యోగులను తగ్గించడంతో మరింత నష్టం వాటిల్లుతుందని అన్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో సమ్మె సైరన్ మోగింది. ఈనెల 16 నుంచి కాంట్రాక్ట్ ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగుతున్నారు. మొత్తం 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెకు వెళ్లనున్నట్లు అఖిలపక్ష కార్మిక సంఘాల జేఏసీ నిర్ణయం తీసుకుంది. స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం దిగొచ్చే వరకు సమ్మె చేపట్టాలని నిర్ణయించింది. సమ్మెకు ముందుగా శనివారం కూర్మన్నపాలెంలో భారీ రాస్తారోకో చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈనెల 7న రీజనల్ లేబర్ కమిషనర్‌తో మరోసారి చర్చలు జరపాలని నిర్ణయించింది. అలాగే ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. అనంతరం సమ్మెలోకి కాంట్రాక్ట్ ఉద్యోగులు వెళ్లనున్నారు

## ఘనంగా గంగా ప్రసాద్ జన్మదిన వేడుకలు

వాకాడు స్వర్ణసాగరం ఏప్రిల్ 6



ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్ జన్మదిన వేడుకలను ఆదివారం స్థానిక ఇరిగేషన్ గెస్ట్ హౌస్ కార్యాలయంలో టిడిపి నేతలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టిడిపి బలోపేతానికి గంగా ప్రసాద్ చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి, నందగోపాల్ రెడ్డి, తిరుమూరు శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# బెయిల్ ప్రదక్షిణలు...

**విజయవాడ :** ఏపీలో వైసీపీ నేతలకు అరెస్ట్ భయం పట్టుకుందా.. ఒక్కో శాఖలో జరిగిన తప్పులను తోడుతున్నారా.. తాజాగా లిక్కర్ స్కామ్ అలిగేషన్స్ పీక్ లెవల్‌కు చేరుకున్నాయి. ఇదే కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి, కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురైంది. దీంతో సీఐడీ విచారణ వేగవంతం చేస్తుందనే ప్రచారం ఊపందుకుంది. ఇటు మరో మాజీ మంత్రి కాకాణి సైతం పోలీసులకు చిక్కకుండా దోబూచులాడుతున్నారట. ఏపీలో వైసీపీ నేతలను అరెస్ట్ భయం వెంటాడుతోందనే టాక్ పొలిటికల్ సర్కిళ్లలో బిగ్ సౌండ్ చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో చేసిన తప్పులను వెతికే పనిలో పడింది కూటమి సర్కార్. ఏ నాయకుడు ఏ చిన్న తప్పు చేసినట్టు ఆధారం దొరికినా వదిలిపెట్టడం లేదు. కూపీలాగి జైల్లో కూర్చోబెడుతోంది. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ నుంచి మొన్న పోసాని కృష్ణమురళి వరకు ఇదే తంతూ జరిగింది.తాజాగా ఏపీలో జరిగిన లిక్కర్ స్కామ్ మళ్లీ తెరపైకి వచ్చింది. ఏపీలో వైసీపీ హయాంలో ఎక్సైజ్ శాఖలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని కూటమి సర్కార్ మొదటి నుంచి చెప్పుకుంటూ వస్తోంది. ప్రభుత్వమే మద్యం షాపులు తెరిచి విక్రయాలు చేసిందని ఆరోపిస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో రకరకాల మద్యం బ్రాండ్లు తెచ్చి వేల కోట్ల రూపాయల అవినీతి చేశారని లెక్కలు బయటపెడుతోంది.అయితే మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఉచ్చు బిగుసుకునేలా ఉందనే ప్రచారం ఇప్పుడు ఊపందుకుంది. మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వైసీపీ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిన సంగతి తెలిసిందే.

దీనిపై గతేడాది సెప్టెంబరు 23న సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఏపీ బెవరేజ్ కార్పొరేషన్ అప్పటి ఎండీ వాసుదేవరెడ్డిని విచారించారు. ఆయన ఇచ్చిన 161 స్టేట్‌మెంట్‌ను పరిశీలిస్తే నచ్చిన కంపెనీలకు మద్యం ఆర్డర్లు ఇవ్వడంలో మిథున్‌రెడ్డి కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది. దీంతో తనను ఎక్కడ అరెస్టు చేస్తారేమో అనే భయంతో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని ప్రచారం జరుగుతోంది.మరోవైపు మద్యం కేసులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి కూడా హైకోర్టులో చుక్కెదురైంది. సీఐడీ నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు కసిరెడ్డి. విచారణ జరిపిన న్యాయస్థానం కసిరెడ్డి పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో కర్త కర్మ క్రియ అంతా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డే అంటూ ఒకప్పటి వైఎస్సార్సీపీ ఎంపి విజయసాయిరెడ్డి కూడా ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఈకేసులో సీఐడీ వేగం పెంచుతుందనే అంచనాలు నెలకొన్నాయ్.గత ప్రభుత్వ హయాంలో భారీగా లిక్కర్ స్కామ్ జరిగిందని.. ఇది ఢిల్లీకంటే చాలా పెద్దదని టిడిపి ఎంపీ లావు కృష్ణదేవరాయలు పార్లమెంట్‌లో ప్రకటించడం..తర్వాత హోంమంత్రి అమిత్‌షాని కలవడం కూడా గుర్తుండే ఉంటుంది. తన దగ్గరున్న ఆధారాలను కూడా ఆయన ఏపీ సీఎం చంద్రబాబుకి వివరించారు. ఈ పరిణామాలన్నీ కూడా సీఐడీ దూకుడుకు దోహదపడేలా ఉన్నాయి.ఇదిలా ఉంటే మరో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి సైతం అరెస్ట్ భయంపట్టుకుదని ప్రచారం ఏపీ పాలిటిక్స్‌లో చక్కర్లు కొడుతోంది. నెల్లూరు క్వార్జ్ అక్రమ తరలింపు కేసులో విచాణకు రావాలని మూడు సార్లు పోలీసులు నోటీసులు ఇచ్చినా.. ఆయన విచారణకు రావడం లేదు. విచారణ మాట పక్కన పెడితే అసలు కాకాణి పోలీసులకు అందుబాటులోకి రావడం లేదు.సోషల్ మీడియాలో మాత్రం తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని పోస్టులు పెడుతున్నారు. మరోసారి కార్యకర్తలకు ఫోన్ చేసి తాను నెల్లూరులోనే ఉన్నట్లు చెబుతున్నారట. ఇలా కాకాణి ఎక్కడ ఉన్నారో క్లారిటీ ఇవ్వకుండా పోలీసులతో దోబూచులాడుతున్నారని పొలిటికల్ సర్కిళ్లలో వినిపిస్తున్న టాక్.ఏది ఏమైనా కొందరు వైసీపీ నేతలు ముందస్తు బెయిల్ కోసం కోర్టుల చుట్టు తిరుగుతున్నారు. మరికొందరు నేతలు మాత్రం విచారణకు పిలిచినా రాకుండా తిరుగుతున్నారు. భవిష్యత్‌లో ఏపీలో ఇంకెన్ని పరిణామాలు చోటుచేసుకుంటాయోనని ఉత్కంఠను క్రియేట్ చేస్తోంది

# ఘనంగా గంగా ప్రసాద్ జన్మదిన వేడుకలు







**బుచ్చినాయుడు కండ్రిగ స్వర్ణ సాగరం ఏప్రిల్ 6**

బి ఎన్ కండ్రిగ మండలంలో ఘనంగా ప్రముఖ పారిశ్రామికవేత్త 4నియోజకవర్గాల సమన్వయకర్త శ్రీ కొండేటి గంగా ప్రసాద్ జన్మదిన వేడుకలు అట్ట హాసంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానుల మధ్య కోలాహలంగా కొండేటి గంగా ప్రసాద్ జన్మదిన వేడుకలు.... బుచ్చినాయుడు కండ్రిగ మండలం హెడ్ క్వార్టర్స్ లో జివిఆర్ సంస్థల అధినేత శ్రీ కొండేటి గంగా ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు పరస్పరం ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. గంగా ప్రసాద్ కి అందరూ కలిసి 'హ్యాపీ బర్త్డే గంగ ప్రసాద్' అంటూ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం 500 మందికి అన్నదాన కార్యక్రమం చేసారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ గ్రంధాలయ సంస్థ చైర్మన్ తుమ్మల కన్నయ్య నాయుడు, ముని చంద్ర నాయుడు, కార్తీక్ నాయుడు, రవి నాయుడు, రామనాథం, మనోహర్, ధనయ్య యాదవ్, ఎక్స్ జడ్పిటిసి వీరరాఘవులు, సురేష్ యాదవ్, వెంకటరత్నం మరియు పెద్ద ఎత్తున తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు పాల్గొన్నారు....

## నూతన వదువరులను ఆశీర్వదించిన మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప





**అమరాపురం స్వర్ణ సాగరం ఏప్రిల్ 06**

మండల కేంద్రమైన ఆరోనపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పుట్టమ్మ కరియప్ప వారి కుమార్తె లక్ష్మి, కర్ణాటక రాష్ట్రం పావగడ తాలూకా కొత్తూరు గ్రామానికి చెందిన నాగమ్మ కరియప్ప కుమారుడు మహేష్ కుమార్ అనే వరుడు విరి వివాహం అమరాపురం మండలం ఆరోనపల్లి గ్రామం వధువు స్వగృహం నందు వివాహం జరిగినది. ఈ వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మడకశిర నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప. ఈ సందర్భంగా వివాహ కార్యక్రమానికి హాజరైన ఈరలక్కప్పకు కరియప్ప కుటుంబం సభ్యులు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అనంతరం ఈరలక్కప్ప స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులతో సమావేశమై పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థాయిలో అందరూ కలసికట్టుగా పార్టీని బలోపేతానికి కృషి చేయవలసిందిగా నాయకులకు సూచించారు.పార్టీ నాయకులకు ఏ కష్టం వచ్చినా అండగా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, కష్టపడి పనిచేసిన నాయకులకు భవిష్యత్తులో మంచి గుర్తింపు దక్కుందని ఆయన నాయకులకు సూచించారు. అదేవిధంగా మన పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి రాబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ఎవరు అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని పార్టీ నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అమరాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ వాగేష్, స్థానిక సర్పంచ్ నరసింహమూర్తి, నారాయణప్ప, పాండప్ప, సిద్దేశ్ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం



**కార్యక్రమంలో బిజెపి నాయకులు**

**ఐరాల ఏప్రిల్ 6 స్వర్ణసాగరం**

భారతీయ జనతా పార్టీ ఐరాల మండలం అగరంపల్లి నందు బిజెపి ఐరాల మండల అధ్యక్షుడు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండా ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఐరాల మండల సీనియర్ నాయకుడు ఎం.కుమార్ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు మునీంద్ర చారి సీనియర్ నాయకుడు చిట్టిబాబు మరియు బి.ప్రకాష్ బిజెపి ఐరాలమండల ప్రధాన కార్యదర్శులు అశోక్ , గుణ మండల మహిళా నాయకురాలు బుజ్జి, పార్టీ నాయకులు మోహన్, నాగార్జున్, కార్తీక్, బి.గిరి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## జనసేన పార్టీ ఆధ్వర్యంలోతీర్థ ప్రసాదాలు



**ఘనంగా శ్రీరామనవమి వేడుకలు**

**వెంకటాచలం స్వర్ణ సాగరం ఏప్రిల్ 6**

శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు మనుబోలు మండల అధ్యక్షులు పెనుబాక ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారుమండలంలోని కాగితాల పూర్ రోడ్డు సెంటర్లో

వడపప్పు పానకం పంచిపెట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ త్రేతా యుగం నుంచి కలియుగం వరకు మూడు యుగాలు శ్రీరామచంద్రమూర్తిఅందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు అదే విధంగా కూటమిపాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు పోతుందన్నారు.శ్రీరాముని ఆదర్శవంతంగా తీసుకోవాలన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో రావణ రాజ్యం నుంచి రామరాజ్యం వైపు కూటమిపాలన సాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీహరి కే సుధాకర్ జాకీర్ ఖాదర్వల్లి జి ఆనంద్ బిజెపి నాయకులు బోలా శ్రీనివాస్ కే అనురాజ్ ఎస్ సందీప్ తదితరులు పాల్గొన్నారు

## సిద్ధాంతాలే మూల స్తంభాలుగా ఆవిర్భవించిన పార్టీ బిజెపి..



**సీనియర్ బిజెపి నేత సురేంద్ర రెడ్డి**

**నెల్లూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 6**

ఎంతోమంది క్రమశిక్షణ గల కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి సీనియర్ నాయకుడు పి. సురేందర్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం పార్టీ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కే రాజేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమం కి ఆయన విచ్చేసి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు దేశానికి నిస్వార్థపరులైన స్థాయిలోమహామహులైన . నాయకులు పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ. శ్యాం ప్రసాద్ ముఖర్జీ. అటల్ బిహారీ వాజ్పాయ్. లాల్ కృష్ణ అద్వానీ. సుష్మా స్వరాజ్ లాంటి నిజాయితీపరులైన నిబద్ధత కలిగిన నేతలను దేశానికి అందజేసింది అని అలాంటివారి సేవలను నేడు కొనియాడడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశ అభివృద్ధిలో బిజెపికి ప్రత్యేక స్థానం ఉందని సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించిన ఘనత బిజెపి దేని అన్నారు..ఆర్టీసీజోనల్ చైర్మన్కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులుఎస్ సురేష్ రెడ్డి తన సందేశంలో కార్యకర్తలేపార్టీకి పట్టుకొమ్మలుగా పేర్కొన్నారు భారతీయ జనతా పార్టీలో క్రమశిక్షణ పారదర్శకత ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ఉండే కార్యకర్తలు తమ పార్టీలో ఉంటారని ఇది చాలా గర్వకారణమైన విషయమని అన్నారు. ఆనాడు పార్టీ ప్రారంభంలో ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని అటల్ బిహారీ వాజ్ పేయి దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రూపురేఖల్ని మార్చేసారని ప్రధానిగా ఆయన చేసిన సేవలు మరువలేని అన్నారు...

నాలుగున్నర దశాబ్దం అనేక సవాళ్లు ప్రతి సవాళ్లు.. కే రాజేశ్వరి ... భారతీయ జనతా పార్టీని నాలుగున్నర దశాబ్దం క్రితం ప్రారంభించిన అటల్ బిహారీ వాజ్ పేయి ఎన్నో సవాళ్లు ప్రతి సవాళ్లను అధికమించి రెండు స్థానాల నుండి ప్రారంభమైన ప్రస్థానాన్ని ఈ దేశ ప్రధానిగా ఆయన కావడం తో దేశ రూపుఁ రేఖలు మారిపోయా ని రాష్ట్ర కార్యా దర్శి కె. రాజేశ్వరి మాజీ ప్రధాని వాజ్ పేయి సేవలను కొనియాడారు... నేడు వాడ వాడల బిజెపి జెండా ఎగురుతుందంటే బలమైన కార్యకర్తల వ్యవస్థ నిజాయితీ గలిగిన నాయకులు ఉండటం తోనే సాధ్యపడుతుందని అన్నారు... భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా చాటే విధంగా పరిపాలన చేస్తున్నారని ప్రధాని మోడీ సేవలను ఆమె కొనియాడారు... ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి భరత్ కుమార్ యాదవ్. మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గంటా విజయశ్రీ . 45వ డివిజన్ బూత్ నాయకులు విశ్వేశ్వరరావు. అవినాష్. సుబ్బారావు. నారాయణ. ఆటో యూనియన్ నాయకులు బాలకృష్ణ. బండారు సురేష్ నాయుడు. చంద్ర. శ్రీనివాసులు. కామాక్షి. మేరీ. సుష్మ . జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు..

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## సీతారామ కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్ కుటుంబ సభ్యులు



**ఘనంగా సన్మానించనబ్రాహ్మణ సంఘం నాయకులు**

**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 06**

శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ సందర్బంగా ఆదివారం హనుమాన్ భజన సంఘం ఆవరణలో ప్రతేక పూజలు నిర్వహించిన కనిగిర డి.ఎస్.పి ఈశ్వర్ యశ్వంత్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకొని ప్రతేక పూజలు నిర్వహించారు ,అనంతరం వేదపండితులు ఆశీర్వాదించార డి.ఎస్.పి ఈశ్వర్ కుటుంబ సభ్యులను కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు గట్టుపల్లి మల్లికార్జునరావు ధూళిపాళ్ళ మల్లికార్జున రావు సంగరాజు సాయి మనోజ్ మతుకుమల్లి భాస్కర్. గట్టు పల్లి రాము.సాయి.వేద పండితులు గంద్రకోట వాసు. సంగుబోట్ల ఇందు శర్మ తదితరులు వారిని ఘనంగా సన్మానించారు

## మాల కార్పరేషన్ డైరెక్టరు కుమారిమ్మను ఘనంగా సన్మానంచిన జనసేన థామస్



**స్వర్ణ సాగరం కెవిబిపురం:**

ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసి తిరుపతికి వచ్చినప్పుడు పురిమిట్ల కుమారమ్మ కి మన జనసేన పార్టీ మండల అధ్యక్షుడు వి. థామస్ మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాదు తిరుపతి టీడీపీ నాయకులు వంశీ, కేవీబీ పురం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మ సతీష్ కార్యదర్శి రాజేష్ పెరిందేశం గ్రామ కమిటి అధ్యక్షుడు సిద్దు,స్టాలిన్ కలిసి ఘనంగా పూల మాలతో సత్కరించింది అభినందనలు తెలియపరచడం జరిగింది.

## కొత్తూరు రామాలయంలో సీతారాముల కళ్యాణం



**ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఏప్రిల్ 6**

మండలంలోని కొత్తూరు రామాలయం లో ఆదివారం సీతారాములకు కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం కు ఉభయకర్తలు గా కైలాసం లావణ్య శ్రీనివాసులు రెడ్డి దంపతులు వ్యవహారించారు.భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ సీతారాముల కళ్యాణం తనివి తీరా చూచి అర్చకుల ద్వారా తీర్థప్రసాదాలు అందుకున్నారు.ఈ సందర్భంగఉభయకర్తలుశ్రీనివాసుల రెడ్డి దంపతులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీరామనవమివేడుకలు ఆనవాయితీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు

## వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

**కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**

**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 06**



కనిగిరి పట్టణంలోని బొడ్డుచావడి వద్ద వెలసిన శ్రీరాముల వారి గుడిలో ఆదివారం శ్రీరామనవమి మహోత్సవం లో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. సీతారాముల వారి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలసంస్కార కేంద్ర వార్షికోత్సవం

నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 6

సింహపురి వైద్య సేవాసమితి (జయ భారత్ హాస్పిటల్ )నెల్లూరు వారి ఆధ్వర్యంలో 54 యానాదులు కాలనీ లలో బాలసంస్కార కేంద్రాలను (సాయంబడులు )నిర్వహిస్తున్నది. ఈకేంద్రాలలలో సుమారు 1200మంది గిరిజన పిల్లలలకు విద్య, సంస్కారం, దేశభక్తి నేర్పుతున్నారు. వెంకటాచలం మండలం లో 12 గిరిజన కాలనీ లలో ఈ కేంద్రాలు నిర్వహిస్తున్నారు.ఇందు లో భాగంగా యర్రగుంట గిరిజన కాలనీ లో నిర్వహిస్తున్న బాలసంస్కార్ కేంద్ర వార్షికోత్సవము జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్ ఎస్ ఎస్ ప్రాంత సంఘ్ చాలక్ (రాష్ట్ర అధ్యక్షులు ) మరియు సింహపురి వైద్య సేవా సమితి ప్రధాన కార్యదర్శి నాగారెడ్డి హరికుమార్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ దేశావ్యాప్తంగా లక్ష ఏభైవేలు సేవా ప్రాజెక్టులు నిర్వహిస్తున్నది. దేనిలో భాగంగా సింహపురి వైద్య సేవా సమితి జిల్లాలో పేద వర్గమైన యానదుల కోసం జయభారత్ హాస్పిటల్ లో ప్రత్యేక ముగా 10పడకల హాస్పిటల్ నిర్వీహిస్తున్నాము విద్య విషయం లో కూడా వెనుకబడివునా గిరిజన పిల్లలు ను విద్యావంతులు ను చేయాలని ఉదేశ్యం తో నే ఈ బాలసంస్కార కేంద్రాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కేంద్రాలలో చదువు తోపాటు సంస్కారం, తల్లితండ్రుల లో విద్య పట్ల అవగాహన పెంచి మధ్యలో చదువు మానేయకుండా చూస్తున్నాము.ఈ కేంద్రాలును 100కు పెంచాలని సంకల్పం తో ఉన్నామని తెలిపారు.ఈ వార్షికోత్సవం లో పిల్లలు ఆసనాలు, సూర్యానమస్కారం లు, ఎక్కాలు, దేశభక్తి గేయాలు ప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శించారు వారందరికీ



ఆశీషులు అందించిస్తున్నాను. తల్లితండ్రులు పిల్లలు ను బాగా చదివించాలిని కోరారు.ఈ కేంద్రాలు ద్వారా పిల్లలు తల్లితండ్రులు లలో మంచి మార్పులు తీసుకొస్తున్నాము ని తెలిపారు. వీరికి విద్య నేర్పుతున్న టీచర్స్ కు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమం లో గిరిజన నాయకులు పొట్లూరు శ్రీనివాసులు, విజయలక్ష్మి, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర నాయకులు నరసయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ సుబ్బారావు, టీచర్స్ చెంబేటీ శిరీష, కేంద్రాలు పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# ఇందుకూరుపేటలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



ఇందుకూరుపేట స్వర్ణసాగరం ఏప్రిల్ 6

మండలంలోని కొమరికగుంటూరు గ్రామాలలో ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధికార ప్రతినిధి మండల ఇంచార్జ్ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ద్వారా ప్రధానంగా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రగతి పథంలో దూసుకుపోతున్నట్లుపేర్కొన్నారు.కేవలం పార్లమెంటులో రెండు స్థానాలు ఉన్న బిజెపి ప్రస్తుతందేశాన్ని పాలించే దిశలో ఉందన్నారు ఈ కార్యక్రమంలోబిజెపి నేతలు సిహెచ్ గాంధీ ఎస్ రామలింగేశ్వరయ్య కెమొగలయ్య సిహెచ్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి



కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

చాగల్లు స్వర్ణ సాగరం

దళిత వర్గాల అభ్యున్నతికి భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి చాగల్లు ఎస్సీ కాలనీలోని అరుంధతీయ నవజ్యోతి, నవజీవన్ యువజన సంఘాల ఆధ్వర్యంలో 117 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నేటి సమాజంలో విద్యకు ఉన్నటువంటి విలువ దేనికి లేదన్నారు. యువత అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతేనే రానున్న కాలంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం చాగల్లు మండలం తెదేపా సీనియర్ నాయకులు ఆళ్ల హరిబాబు నాదెల శ్రీరామ్ చౌదరి మాట్లాడారు. ఎన్టీఆర్ హయాం నుంచి దళితులకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. దీనిలో భాగంగానే యువజన సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు దుస్సాలువాతో సత్కరించి మెమెంటో బహుకరించారు. అదేవిధంగా వివిధ రంగాల్లో స్థిరపడిన ఉద్యోగులను యువజన సంఘాల ఆధ్వర్యంలో సత్కరించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కరుటూరీ సతీష్, యడ్లపల్లి రకారావు, చాగల్లు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జొన్నకూటి సుబ్బారావు, మాజీ సర్పంచ్ జె.వెంకాయమ్మ, ఉద్యోగ సంఘ నాయకులు తిగిరిపల్లి సాల్మన్ రాజ్, కొడమంచిలి సత్యనారాయణ, బొల్లిపో రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పూతలపట్టు లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం లో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్



పూతలపట్టు స్వర్ణ సాగరం ఏప్రిల్ 6

పూతలపట్టు మండల కేంద్రంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని బిజెపి నాయకుల ఆహ్వానం మేరకు పూతలపట్టు ఎమ్మెల్యే ఆదివారం జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ ముందుగా శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అప్పటి శ్రీరాముని పరిపాలనలో ప్రజలు సుభిక్షంగా ఉండేవారు. అలాగే కూటమి ప్రభుత్వం లో కూడా నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉండారని కొనియాడారు.అలాగే వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం కాణిపాకంలో కూడా శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం కన్వీనర్ దొరబాబు చౌదరి,బిజెపి మండల కన్వీనర్ ప్రసాద్ జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరిగొండ శ్రీ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 6



మండలంలోని వరిగొండ శ్రీ రామాలయంలో శ్రీరామనవమిని పురస్కరించుకుని

శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు.దేవస్థానం ధర్మకర్త గండవరం శ్యామలమ్మ ఆధ్వర్యంలో నవమి వేడుకలు కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా ఆదివారంఉభయకర్తవావిలేటిపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మోపూరురాధాకృష్ణారెడ్డి కుటుంబీకులుకుమారుడు కోడలు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవం చూచేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు ఈ వేడుకల్లో స్థానిక భక్తులు

చింతం రెడ్డి దశరథరామిరెడ్డి కొండ చంద్రశేఖర్ రెడ్డి మునగాల రాజగోపాల్ నెల్లిపూడి సునీల్ రెడ్డి నెల్లిపూడి సురేందర్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు

# దివిటివారిపల్లె పశువుల పండగలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీమోహన్

ఐరాల ఏప్రిల్ 6 స్వర్ణసాగరం

ఐరాల మండలం, దివిటివారిపల్లె గ్రామంలో పశువుల పండగ ఘనంగా జరిగింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకూ హాజరైన ఈ పండగకు ముఖ్య అతిథిగా హాజరైన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ముందుగా గ్రామస్తులకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం గ్రామంలోని స్థానిక ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం దివిటివారిపల్లె గ్రామంలో నిర్వహించి ఎద్దుల పోటీలను ఆయన ప్రజలతో కలిసి వీక్షించారు. వివిధ గ్రామాల మధ్య నుండి వచ్చిన రైతులు తమ ఎద్దులను అందంగా అలంకరించి పోటీలో పాల్గొన్నారు. ఎద్దుల పరుగు పోటీలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా మురళీమోహన్ ప్రసంగిస్తూ ఎద్దుల పోటీలు



మన భారతీయ సంస్కృతిలో ఒక ప్రాచీన సంప్రదాయానికి నిదర్శనం" అని తెలిపారు. ఇవి కేవలం వినోదం కోసం మాత్రమేనని, ఈ పోటీలు జరుగుతున్న సమయంలో భద్రతా చర్యలను పాటించడం అత్యంత అవసరం అని చెప్పారు. ఎద్దులు పరుగులు పెడుతున్న సమయంలో వీక్షకులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు కూడా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గిరిధర్ బాబు, జడ్పిటిసి సుచిత్ర , పాతపాలెం సర్పంచి లోకేష్ రాయల్, జనసేన పార్టీ అధికార ప్రతినిధి మట్టపల్లి మునిరాజులు, చిత్తూరు జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, ఐరాల మాజీ ఎంపీటీసీ దయానంద మందడి టిడిపి నాయకులు, మరియు దివిటివారిపల్లె గ్రామస్తులు , ఐరాల మండల ప్రజలు తదితరులు, పాల్గొన్నారు.

# గో సంరక్షణ ట్రస్ట్ కు విరాళం 1,00,116



ఆలయ అధికారులకు విరాళ అందజేస్తున్న దాతలు

కాణిపాకం, ఏప్రిల్ 6 స్వర్ణసాగరం

కాణిపాకం గో సంరక్షణ ట్రస్ట్ కు విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్ విరాళం 1,00,116 రూపాయలు, (చెక్కు) దాత – రాధాకుమారి, శివప్రసాద్ , గుంటూరు వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు ఉన్నారు.

# పల్లిపాడు వేణుగోపాలస్వామి దేవస్థానంలో నవమి వేడుకలు



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఏప్రిల్ 6

మండలంలోని పల్లిపాడు రామేశ్వర వేణుగోపాలస్వామి దేవస్థానంలో ఆదివారం శంబన్ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ సీతారాముల కళ్యాణం వేద మంత్రోచ్ఛారణలతో మంగళవాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నప్రసాద వితరణ వికరణగావించారు. శ్రీ సీతారాముల కల్యాణం ఉభయ కర్తలు పురిని శ్రీనివాసులు వారి ధర్మపత్ని రమ్య వేడుకలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు పాలేటి శశి కుమార్ శర్మ, మరియ జితేంద్ర శర్మ , అదేవిధంగా గ్రామోత్సవ కార్యక్రమంలో చింతపంటి.వెంకటేశ్వర్లు, చింతపంటి. సుబ్రహ్మణ్యం, హరీష్ మరియు భక్తులు పాల్గొన్నారు.

# బంగారుపాళ్యం మండలం లో శ్రీరామనవమి వేడుకలు

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 6



బంగారుపాళ్యం మండలంలో మొగిలి వెంకటగిరి కోదండ రామస్వామి ఆలయం నందు,నలగాంపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం,తుమ్మోజిపల్లి రామాలయం, బంగారుపాళ్యం మేజర్ పంచాయతీ బ్రహణవీధిలోని రామాలయం, కేజీ సత్రం రామాలయం నందు శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు ముందుగా ఉత్సవం ఘనంగా శ్రీరాములవారికి కళ్యాణ్ ఉత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలం లోనిప్రజలు సీతారాముల దర్శన చేసుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు అనంతరం సీతారాములు ఉత్తవ విగ్రహాలు ను పలు గ్రామాల్లో ఊరిగించారు

# ఘనంగా భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 6

మడకశిర పట్టణంలోని పెనుకొండ రోడ్ సుకన్యా ఆసుపత్రి ఆవరణంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ ఎస్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం బిజెపి జెండా ఆవిష్కరించారు. 1980 ఏప్రిల్ 6 తేదీన దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్పేయి అధ్యక్షతన ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీ అప్పటినుంచి ఇప్పటివరకు ఎదురైన ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని సవాలు గురించి మాట్లాడుతూ నేడు భారతదేశంలో అధికారంలో ఉంటూ పేద ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన అనేక పథకాలు పై వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్, కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇన్చార్జ్ కె ఆర్ వి గుప్తా,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెలవాయి నాగరాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు సి ఎల్ లెంకప్ప, మార్కెట్ యార్డ్ జిల్లా కన్వీనర్ సుబ్బారాయుడు,డాక్టర్ మారుతి ప్రసాద్,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణ, పట్టణ ఉపాధ్యక్షులు భాను దాస్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నారాయణప్ప,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి అంపన్న,బూత్ అధ్యక్షులు ప్రకాష్, నరసింహప్ప, నారాయణప్ప, ఈరే గౌడ్, ఈ. ఆంజనేయులు, నడవాలి నారాయణప్ప, రాజప్ప భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా పానకం పెసర బ్యాళ్ళు పంపిణీ చేశారు.

# నీలకంఠాపురం దేవస్థానములు లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు..



ఆలయ మాడ వీధుల్లో శ్రీ రాములవారి పాదుకలను తన తలపైన పెట్టుకొని మోసిన....రఘువీరా....

భక్తులకు పెసలు మరియు బెల్లం పానకం అందించిన రఘువీరా దంపతులు...

మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 06

నీలకంఠాపురం లో శ్రీరామ నవమి వేడుకలను ఈరోజు భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని అర్చకులు స్వామి వారికి పంచామృత అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేశారు. అర్చకులు అనంతరం స్వామివారిని పల్లకిలో ఆలయ మాడవీధుల్లో భక్తులు తమ భుజాలపైన స్వామి వారిని మోస్తూ శ్రీరామ జపం చేస్తూ స్వామివారిని ఆలయ మాడ వీధిలో ఊరేగింపుగా తీసుకొచ్చి స్వామివారికి మహామంగళారతిని ఇచ్చి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి మరియు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా పేటమిట్ట కోదండరామ స్వామి దేవస్థానం నందు శ్రీరామనవమి ఉత్సవాలు .















## - కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించిన పూతలపట్టు ఎమ్మెల్యే మరియు కాణిపాకం ఈవో.

పూతలపట్టు, స్వర్ణ సాగరం ఏప్రిల్ 6

శ్రీరామనవమి సందర్భంగా పూతలపట్టు మండలం పేటమిట్ట గ్రామం నందు గల శ్రీ కోదండరామ స్వామి వారి దేవస్థానం నందు శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

ఇందులో భాగంగా ఈరోజు ఉదయం నుంచి స్వామివారికి అభిషేకం, పూజా కార్యక్రమాలు మరియు సీతారాముల కళ్యాణం శ్రీమతి గల్లా అరుణ కుమారి గారు, శ్రీ గల్లా రామచంద్ర నాయుడు గారి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.అనంతరం కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం తరుపున పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ గారు మరియు కాణిపాకం ఈవో పెంచల కిషోర్ గారు శ్రీ కోదండ రామస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ పూజా కార్యక్రమంలో తిరుపతి జిల్లా మరియు చిత్తూరు జిల్లా నుంచి భక్తులు సోమవారం దర్శించుకుని సీతారాముల కళ్యాణం లో పాల్గొన్నారు. మరియు

దాదాపు 5000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.స్వామి వారి సేవలో పూతలపట్టు మండల తెలుగుదేశం అధ్యక్షులు దొరబాబు చౌదరి, ఐరాల మండలం తెలుగుదేశం అధ్యక్షులు గిరి, గ్రామ సర్పంచ్ గల్లా రాధాకృష్ణ, ట్రస్ట్ సెక్రటరీ గల్లా రాజశేఖర్, ట్రెజరర్ గల్లా రామానాయుడు, సభ్యులు భానుమూర్తి నాయుడు ,ఇతర ట్రస్ట్ సభ్యులు, పేటమిట్ట మరియు సమీప గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# వేడుకగా సీతారాములకు ప్రత్యేక పూజలు





## పెద్దపరియ రాచపాలెంలో 500 మంది గ్రామస్తులకు అన్నదానం

స్వర్ణ సాగరం, ఓజిలి, ఏప్రిల్ 06:

శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని రాచపాళెం, పెద్దపరియ రాచపాళెం గ్రామాల్లో వేడుకగా సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా పూజ సామాగ్రి, తీర్థ ప్రసాదాలను ఊరేగింపుగా ఆలయం కు తీసుకొని వచ్చి సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ పండితులు భక్తుల గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాములకు వేడుకగా కళ్యాణోత్సవం నిర్వహించారు. రాజ పాలెం గ్రామంలో కొండూరు దామోదర్ రాజు, సునీతమ్మ దంపతులు, పెద్దపరియ రాచపాలెం గ్రామంలో దొమ్మరాజు మధుసూదన్ రాజు, సురేఖ దంపతులు, కొండూరు సుబ్రహ్మణ్యం రాజు, సునీత దంపతులు, ఇంకా పది కుటుంబాల ప్రజలు ఉభయ కర్తలగా వ్యవహరించి 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలురకాల సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. స్వామివారి మొదటి రోజు పూజా కార్యక్రమాలకు సహకరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మూడు రోజులపాటు సీతారాముల కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

# పేద ప్రజల అభివృద్ధి కోసం బిజెపి పనిచేస్తుంది





## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి

స్వర్ణ సాగర్ ఓజిలి ఏప్రిల్ 06:

దేశంలో పేద ప్రజల అభివృద్ధి కోసం భారతీయ జనతా పార్టీ అహర్నిశలు పని చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన ఓజిలి బస్టాండ్ సెంటర్ లో పార్టీ జెండాను బిజెపి మండల అధ్యక్షుడు బిల్లు పవన్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకొని వచ్చి పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందినందుకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏ దక్కుతుందన్నారు. పార్లమెంట్ లో ఉత్తర ప్రదేశ్ సమాజ్ వాదీ పార్టీ నాయకులు అఖిలేష్ యాదవ్ బిజెపి పై చేసిన వ్యాఖ్యలు అర్థరహితమన్నారు. దేశంలో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎన్నో పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వంలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలియజేశారు. ఓజిలి మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడిగా ఎంపికైన బిల్లు పవన్ కుమార్ ను సన్నారెడ్డి దయాకర్ రెడ్డి అభినందించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో బిజెపి కార్యాలయం పక్కన మంచినీటి చలివేంద్రమును ఏర్పాటు చేశారు. మంచినీటి చలివేంద్రం ఏర్పాటుచేసిన నాయకులను ఆయన అభినందించారు. అందరికీ మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బిల్లు పవన్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు ఆరుమూళ్ళ వరప్రసాద్, సీనియర్ నాయకులు కొండూరు రవీందర్ రాజు, కోకోళ్ళ శేషయ్య, గోపాల్, కోటి, మనోహరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భవ దినోత్సవం




స్వర్ణసాగరం, వాకాడు

మండల పరిధిలోని జమీన్ కొత్తపాలెంలో గూడూరు నియోజకవర్గ బీజేపీ సమన్వయకర్త, పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఆ పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి పార్లమెంట్ మాజీ ఎంపీ, గూడూరు మాజీ శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాదరావు పాల్గొన్నారు. అనంతరం గూడూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ బిజెపి నాయకులు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని, అలాగే దేశాన్ని అనేక రంగాల్లో ముందుకు తీసుకు వెళ్తూ అనేక సంక్షేమ పథకాల ను పేదల అందిస్తున్న మన నరేంద్రమోడీ గధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు. అనంతరం వెలగపల్లి వరప్రసాద్ రావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటేనే మోడీ, అలాగే ఈరోజు చూస్తున్నాం గూడూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఈ యొక్క ఈ కార్యక్రమం భారీ ఎత్తున సంబరాలు జరిపినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాకాడు మండల బిజెపి అధ్యక్షులు తూపిలి చంద్రారెడ్డి, వంకా రమణయ్య, చంద్ర గౌడ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి వేళ సూర్యకిరణ హేళ

స్వర్ణసాగరం, వాకాడు:



వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో శ్రీరామనవమి పర్వదిన శుభవేళ ప్రభాతకాల అర్చన అనంతరం శ్రీ సీతారాములను సూర్యకిరణాల అభిషేకించాయి. ఆలయ ప్రధాన అర్చక స్వామి దీవి అనంతబాబు మాట్లాడుతూ ఇక్ష్వాకు వంశ కులదైవమైన సూర్యభగవానుని కిరణములు శ్రీరామ నవమి వేళ శ్రీ సీతారాములను స్పృశించడం ఆధ్యాత్మికంగా చాలా అద్భుతమైన విషయమని ఈ సందర్భంలో స్వామివారిని దర్శించుకోవడం వలన అనేక రకాలైన పాపాలు తొలగిపోతాయని శాస్త్రాలలో చెప్పబడి ఉన్నాయన్నారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త,వాకాడు సొసైటీ మాజీ చైర్మన్ కొడవలూరు దామోదరరెడ్డి విశేష పూజలను నిర్వహించారు.భక్తులు అశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.లి

స్వర్ణసాగరం



# కోడిగిత్తల జోరు బేజారు పడ్డ యువకులు

**వందల సంఖ్యలో జనం పదుల సంఖ్యలో పశువులు**

**ప్రశాంతంగా ముగిసిన పండుగ**

**కార్యక్రమంలో పాల్గొన్న ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి మోతుకూరి సోమశేఖర్ నాయుడు**

ఐరాల ఏప్రిల్ 6 స్వర్ణ సాగరం

ఐరాల మండలంలోని 35 యల్లంపల్లి పంచాయతీ దివిటి వారి పల్లి, మోరపగుట్టపల్లి గ్రామంలో శ్రీరామనవమి పండుగ ను పురస్కరించుకొని ఆదివారం గ్రామస్తులు ఐక్యమత్యంతో పశువుల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామస్థులు, యువకులు, పెద్దలు కలిసి సుమారు వారం రోజులపాటు గ్రామంలో పశువులు కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. చుట్టుపక్క గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఎద్దుల యజమానులు ఎద్దులను పట్టుకొని గ్రామానికి చేరారు. అధిక సంఖ్యలో పశువులు రావడంతో గ్రామాలలో ఒక సారి గా సందడి నెలకొంది. మధ్యాహ్నం సమయం లో గ్రామస్తులు గ్రామ



నడివీధిలో అల్లిని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు.ఈ పండుగలు ఎద్దులు దుమ్ము రేపుతూ యువకుల మధ్యలో వెళుతుంటే యువకులు కాలు దువ్వి ఎలాగైనా పశువులను పట్టేందుకు ప్రయత్నించిన యువకులు విఫలమైయ్యారు.ఈ పండుగలో యద్ధలకు.యువకులు కు మధ్య పోటాపోటీగా జరిగింది.మిధుల పైన, చెట్లు పైన, ప్రహరీ గోడల పైన, పొలాల వెంట ఎక్కడ చూసినా ప్రజలతో సముద్రంగా మారింది. ఈ పండుగలో ఎవరికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామస్తులు, యువకులు గట్టి ఏర్పాట్లు చేశారు. సుధీర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు,పండుగ ను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి మోతుకూరి సోమశేఖర్ నాయుడు, సన్నపనేని వెంకటేష్ నాయుడు, యువకులతో ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని యువకుల్లో ఉత్సాహం నింపారు, గ్రామస్తులు వీరిని ఆహ్వానించి దృశ్యాలతో ఘనంగా సన్మానించారు.

# వైభవంగా గంధ మహోత్సవం, శ్రీ సీతా రాముల కళ్యాణం ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 06

కనిగిరి పట్టణంలోని సాయిబాబా దేవస్థానంలో శ్రీ రామ నవమి సందర్భంగా ఆదివారం బాబా వారికి గంధ మహోత్సవం, సీతారాముల వారి కళ్యాణం వైభవంగా జరిగింది.ఈ గంధ మహోత్సవం ఊరేగింపులో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు.

బాబా దేవస్థానం నుండి మేళ తాళాలతో దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు, సాయి మహిళా బృందం ఊరేగింపుగా దేవస్థాన కమిటీ అధ్యక్షులు కొప్పరపు కోట వెంకట సత్యనారాయణ నివాస గృహానికి చేరుకొని గంధ మహోత్సవంతో తిరిగి ఊరేగింపుగా దేవస్థానానికి చేరుకున్నారు .అనంతరం బాబా దేవస్థానం వద్ద శ్రీ సీతారాముల వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ షిరిడి సాయిబాబా దేవస్థానం అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నూతన కమిటీ చూడాలి అన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవములో సీతారాముల కల్యాణానికి పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు కోట వెంకట సత్యనారాయణ దంపతులు దేవస్థాన కమిటీ గౌరవ అధ్యక్షులు బోయెళ్ళ తిరుపతిరెడ్డి, జాతీయ వాసవీ సత్రాల సముదాయాల చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు,సంయుక్త కోశాధికారి వాగిచర్ల వెంకటేశ్వర్లు,దేవస్థాన కమిటీ కార్యవర్గం సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చర్చిలో సంగీత పరికరాలు చోరి



పెళ్ళకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 6.

మండల కేంద్రమైన పెళ్లకూరు దళిత కాలనీలోని చర్చిలో శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చొరపడ్డ ప్రార్థనకు ఉపయోగించే సంగీత పరికరాలను, డీజే బాక్సులను చోరీ చేశారు. ఆదివారం ఉదయం ఆరాధన కోసం చర్చి ప్రాంగణాన్ని సంసిద్ధం చేసుకునేందుకు తలుపులు తీసి చూడగా అందులో ఉన్న సంగీత పరికరాలు, విలువైన వస్తువులు చోరీ అయినట్లు గుర్తించారు. వీటి విలువ సుమారు 35 వేల రూపాయలు ఉంటుందని చర్చి నిర్వాహకులు తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# మోహన్ నాయుడు ఆధ్వర్యంలో పులివర్తి వినిల్ జన్మదిన వేడుకలు

బంగారుపాలెం.స్వర్ణ సాగరం.ఏప్రిల్ 6



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కుమారుడు పులివర్తి వినిల్ జన్మదిన వేడుకలను రాష్ట్ర గ్రానైట్ జాయింట్ సెక్రటరీ మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా నలగాంపల్లి కొండపై వెలసిన వేంకటేశ్వరస్వామి ఆలయం లో పులివర్తి వినిల్ పై అభిషేకం చేసి స్థానిక బంగారుపాళ్యం మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు సిబ్బందికి దుప్పట్లు బ్రెడ్లు పండ్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రానెట్ జాయింట్ సెక్రటరీ మోహన్ నాయుడు మాట్లాడుతూ తన గురువు పులివర్త నాని కుమారుడు పులవర్తి వినిల్ జన్మదిన సందర్భంగా స్థానిక బంగారుపాలెం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు దుప్పట్లో పండ్లు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని కాణిపాకం వినాయక స్వామి ఆశీస్సులతో పులివర్తి వినిల్ నిండు నూరేళ్ల వర్ధిల్లాలని ప్రతి ఒక్కరు దీవించాలని కోరారు.ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు హేమచంద్ర నాయుడు,సూరి నాయుడు,రవి నాయుడు, వెంకటాపురం తెలుగు యువత నాయకులు జ్ఞాను చౌదరి, వెంకటేష్, భరత్ చౌదరి, సిసింద్రీ, చరణ్, రిశీల్, పవన్, మధు, వేణు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 6.

పెళ్లకూరు మండలంలోని తాళ్వాయిపాడు పెన్నేపల్లి గ్రామాలలో ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు కలిచేటి నరసింహులు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. పెళ్లకూరు మండలంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది. మండలంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసామని పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలన కోసం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల మాజీ అధ్యక్షుడు గోగుతట్టు మురళి, నాయకులు మద్దాలి వీరయ్య, భరత్ కుమార్, రమణయ్య, నరసయ్య పాపయ్య ,వరలక్ష్మి బుజ్జమ్మ, కవిత ,లక్ష్మి ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ భారీ ర్యాలీ.



స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట ఏప్రిల్ 06 :

బిజెపి పట్టణ అధ్యక్షుడు అత్తిరాల కిరణ్ సారథ్యంలో ఆర్టీసీ బస్టాండ్ నుండి బిజెపి పార్టీ కార్యాలయం వరకు శ్రీరామనవమి సందర్భంగా జై శ్రీరామ్ భారత్ మాతాకీ జై నినాదాలతో హోరెత్తిస్తూ పట్టణంలోని బాపూజీ కాలనీలోని పార్టీ కార్యాలయం వరకు కార్యకర్తల పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ ప్రదర్శించారు.నేటికీ బిజెపి పార్టీను సరిగ్గా 45 ఏళ్ల క్రితం కేవలం 2 స్థానాలతొ పునాదితో భారతీయ జనతా పార్టీ ఏర్పడింది.నేడు దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాలలో ఎన్డీఏ కూటమితో విజయకేతనం ఎగరవేస్తూ గత 11 సంవత్సరాలుగా త్రిబుల్ హార్ట్ ట్రిక్ ను కైవసం చేసుకున్న ఘనత బిజెపి మాత్రమే దక్కించుకుందని పార్టీ నేతలు తెలిపారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో దేశవ్యాప్తంగా సనాతన ధర్మనీ దేశ ప్రజలకు చాటి చెప్పే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనని తెలిపారు. అంతేకాక దేశంలోనే ఎక్కడ కూడా అవినీతికి తావు లేకుండా మాయని మచ్చుల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలన చాలా ఆనందదాయకంగా ఉందని పార్టీ సీనియర్ నేతలు వెల్లడించారు.ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం మరియు శ్రీరామనవమి వేడుకలు ఒకే రోజున పురస్కరించుకోవడం శ్రీరాముడు ఆశీస్సులేనని భారతీయ జనతా పార్టీ కట్టా దయాకర్ పేర్కొన్నారు.


# మోహన్ నాయుడు ఆధ్వర్యంలో పులివర్తి వినిల్ జన్మదిన వేడుకలు

బంగారుపాలెం.స్వర్ణ సాగరం.ఏప్రిల్ 6





చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కుమారుడు పులివర్తి వినిల్ జన్మదిన వేడుకలను రాష్ట్ర గ్రానైట్ జాయింట్ సెక్రటరీ మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా నలగాంపల్లి కొండపై వెలసిన వేంకటేశ్వరస్వామి ఆలయం లో పులివర్తి వినిల్ పై అభిషేకం చేసి స్థానిక బంగారుపాళ్యం మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు సిబ్బందికి దుప్పట్లు బ్రెడ్లు పండ్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రానెట్ జాయింట్ సెక్రటరీ మోహన్ నాయుడు మాట్లాడుతూ తన గురువు పులివర్త నాని కుమారుడు పులవర్తి వినిల్ జన్మదిన సందర్భంగా స్థానిక బంగారుపాలెం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు దుప్పట్లో పండ్లు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని కాణిపాకం వినాయక స్వామి ఆశీస్సులతో పులివర్తి వినిల్ నిండు నూరేళ్ల వర్ధిల్లాలని ప్రతి ఒక్కరు దీవించాలని కోరారు.ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు హేమచంద్ర నాయుడు,సూరి నాయుడు,రవి నాయుడు, వెంకటాపురం తెలుగు యువత నాయకులు జ్ఞాను చౌదరి, వెంకటేష్, భరత్ చౌదరి, సిసింద్రీ, చరణ్, రిశీల్, పవన్, మధు, వేణు తదితరులు పాల్గొన్నారు


# బూచేపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్



కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 06

ప్రకాశం జిల్లా వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు,దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఒంగోలు పార్టీ కార్యాలయంలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి , పుష్పగుచ్ఛము అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు జడ్పీటీసీ గుంటక తిరుపతి రెడ్డి, కనిగిరి మండల అధ్యక్షులు జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి,సియస్ పురం జడ్పీటీసీ మేకల శ్రీను, రాష్ట్ర మైనారిటీ వింగ్ సర్పంచ్ షేక్ ఖాదర్ (బుజ్జి),డాక్టర్ విభాగం అధ్యక్షులు ఆవుల కృష్ణారెడ్డి,

తమ్మినేని సుజాత,నాగమణి, మడతల వెంకటేశ్వర రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న నాయకులు

నాగలాపురం -స్వర్ణ సాగరం,ఏప్రిల్ 06:




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గా తిరుపతికి చెందిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూరిమిట్ల.కుమారి ప్రమాణ స్వీకారం ర్యాలీలో పాల్గొన్న నాగలాపురం మండలం యువ నాయకుడు మండల ఐటిడిపి అధ్యక్షుడు కె.వెంకటేష్, నాగలాపురం టౌన్ యువ నాయకుడు రామ్ రెడ్డి,సత్యవేడు నియోజకవర్గ టిఎన్టీయూసీ సెక్రెటరీ బాబు,జనసేన మండల యువత అధ్యక్షుడు దేవా, పాల్గొన్నారు.




## కాబోయే భార్యతో అక్కినేని అఖిల్.. పెళ్లి కళ వచ్చేసిందా?

టాలీవుడ్‌లో అక్కినేని హీరో అఖిల్ ఏజెంట్ మూవీ తర్వాత ఎలాంటి ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేయలేదు. 2023లో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఇటీవలే ఓటీటీలోకి వచ్చేసింది. బాక్సాఫీస్ వద్ద ఈ మూవీకి మిక్స్‌డ్ టాక్ రావడంతో ఓటీటీ రిలీజ్ కూడా ఆలస్యమైంది. ఈ చిత్రంలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలక పాత్రలో కనిపించారు. అఖిల్ ప్రస్తుతం ఎలాంటి ప్రాజెక్ట్ ప్రకటించకపోవడంతో ఫ్యాన్స్ కాస్తా నిరాశకు గురవుతున్నారు. అయితే త్వరలోనే అఖిల్ బర్త్ డే సందర్భంగా కొత్త సినిమాను అనౌన్స్ చేయనున్నట్లు నిర్మాత నాగవంశీ ఇప్పటికే ట్విటర్ ద్వారా హింట్ ఇచ్చాడు. ఇక సినిమాల సంగతి పక్కనపెడితే.. అఖిల్ త్వరలోనే వివాహబంధంలోకి అడుగు పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తన ప్రియురాలు జైనాబ్ రావ్‌జీతో ఎంగేజ్‌మెంట్ కూడా చేసుకున్నారు. ఈ ఏడాది మార్చిలోనే పెళ్లి పీటలెక్కుతారని టాక్ వినిపించింది. కానీ అలా జరగలేదు. దీంతో మరోసారి టాలీవుడ్‌లో అఖిల్ పెళ్లి ఎప్పుడనే విషయంపై చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో త్వరలోనే పెళ్లి చేసుకోబోయే అఖిల్, జైనాబ్ జంటగా కనిపించారు. హైదరాబాద్ విమానాశ్రయంలో ఒకరి చేయి ఒకరు పట్టుకుని సందడి చేశారు. ఇది చూసిన నెటిజన్స్.. చూడ ముచ్చటగా ఉన్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే వీరి పెళ్లి పనులతో బిజీగా ఉన్నారేమో అంటూ పోస్టులు పెడుతున్నారు. వీరిద్దరు జంటగా వెళ్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మరోసారి అఖిల్ పెళ్లిపై చర్చ మొదలైంది. అయితే ఈనెల 8న అఖిల్ పుట్టినరోజు కావడంతో సెలబ్రేట్ చేసుకునేందుకు వెళ్లారా? అని మరికొందరు చర్చించుకుంటున్నారు.

## పాండ్య రూమర్ గర్ల్‌ఫ్రెండ్ జాస్మిన్ వలియా అదిరిపోయే ఫోటోలు



## వయసు మర్చిపోయి 30 ఏళ్ల అమ్మాయితో ప్రేమాయణమా? హీరోయిన్ రిప్లై ఇదే!




మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం హృదయపూర్వం. ఫిబ్రవరిలో ఈ సినిమా షూటింగ్ మొదలైంది. ఇందులో మాళవికా మోహనన్ కథానాయికగా నటిస్తోంది. ఇటీవల ఆమె సెట్‌లో దిగిన పలు ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. మోహన్‌లాల్‌తో కలిసి చిరునవ్వులు చిందిస్తున్న ఫోటో కూడా ఉంది. హృదయపూర్వం ఫస్ట్ షెడ్యూల్ పూర్తయింది. ఒక సినిమా కంప్లీట్ చేసుకుని మరో సినిమా చేస్తున్నప్పుడు కొత్తగా ఫ్రెండ్స్ అవుతారు. లేదంటే మంచి సహనటుల్లా ఉంటారు. కానీ కొన్నిసార్లు మాత్రమే అంతా ఒకే కుటుంబంలా అనిపిస్తుంది. ఈ సినిమా సెట్‌లో నాకు అలాగే అనిపించింది. నాకెంత సంతోషంగా ఉందో! మోహన్‌లాల్ సర్, సత్యన్ సర్ నుంచి ఎంతో నేర్చుకున్నాను. ఇలాంటి గొప్పవారితో కలిసి పని చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అని రాసుకొచ్చింది. ఇది చూసిన ఓ వ్యక్తి వీరిని తప్పుపడుతూ కామెంట్ చేశాడు. 65 ఏళ్ల ముసలాయన.. 30 ఏళ్ల అమ్మాయితో ప్రేమాయణం.. ఈ ముసలి హీరోలు వారి వయసుకు సంబంధం లేని పాత్రల్ని పోషించేందుకు ఎందుకంత ఆసక్తి చూపిస్తారో అర్థం కాదు అని రాసుకొచ్చాడు. దీనికి మాళవిక స్పందిస్తూ.. సినిమాలో అతడు నన్ను ప్రేమిస్తాడని నీకెవరు చెప్పారు? నీకు నువ్వే కథలు అల్లేసుకుని ఏది పడితే అది మాట్లాడకు. నువ్వేదో ఊహించుకుని అవతలివారిని నిందించకు అని ఘాటుగా కౌంటర్ ఇచ్చింది. ఈ కామెంట్స్‌ను తర్వాత డిలీట్ చేసినట్లు తెలుస్తోంది.



## విజయ్ సేతుపతి పూరి జగన్నాథ్ ప్రాజెక్ట్‌లో టబు.!

టాలీవుడ్ దర్శకుడు పూరి జగన్నాథ్ ప్రస్తుతం తమిళ నటుడు విజయ్ సేతుపతితో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఒకప్పుడు పోకిరి, దేశముదురు, అమ్మనాన్న ఓ తమిళ అమ్మాయి వంటి బ్లాక్ బస్టర్‌లతో పాటు ఇండస్ట్రీ హిట్‌లను అందించిన పూరి ప్రస్తుతం సరైన విజయం కోసం ఎదురుచూస్తున్నాడు. ఈ క్రమంలోనే విజయ్‌తో చేతులు కలిపాడు. 'పూరి కనెక్ట్స్' ఈ సినిమాను నిర్మించనుండగా.. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను నిర్మిస్తున్నట్టు తెలిపింది. రెగ్యులర్ షూటింగ్ జూన్ లో ప్రారంభమవుతుందని వెల్లడించింది. త్వరలోనే మరిన్ని అప్డేట్స్ ఇస్తామని తెలిపింది. ఈ సినిమాకు సినీ నటి చార్మి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అయితే ఈ మూవీలో హీరోయిన్‌కి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ హీరోయిన్ టబు కీలక పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. టబుకి నెగటివ్ షేడ్స్ ఉన్న కీలక పాత్రను పూరి ఆఫర్ చేసినట్లు సమాచారం. దీనిపై టబు కూడా ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## అనీల్ రావిపూడికి అలాంటి ఫోబియా ఉందా.. చచ్చిపోతానేమోనని భయం



రాజమౌళి తర్వాత టాలీవుడ్‌లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అంటే వెంటనే గుర్తుకు వచ్చే పేరు అనీల్ రావిపూడి. ఇప్పటి వరకు ఆయన తీసిన సినిమాలలో ఒక్క ఫ్లాప్ లేదు. సంవత్సరాలు కాకుండా రోజులలోనే చిత్ర షూటింగ్ పూర్తి చేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నాడు. అనీల్ రావిపూడి అంటే కామెడీ చిత్రాలకి కేరాఫ్ అడ్రెస్ అన్నట్టు మారింది. జనాల పల్స్‌ని పట్టిన అనీల్ నేటి సమాజంలో జరుగుతున్న పరిస్థితులు ఆధారంగా సినిమాలు తెరకెక్కించి మంచి హిట్స్ అందుకుంటున్నాడు. చివరిగా సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో పెద్ద హిట్ కొట్టాడు. ప్రస్తుతం చిరంజీవి మూవీకి సంబంధించిన పనులతో బిజీగా ఉన్నాడు. ఇటీవలే పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ ప్రాజెక్ట్ మే తర్వాత సెట్స్ పైకి వెళ్లనుంది. అయితే ఇప్పుడు అనీల్ రావిపూడికి సంబంధించిన వార్త ఒకటి నెట్టింట హల్‌చల్ చేస్తుంది. అనిల్ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తనకు ఫ్లైట్ ఫోబియా ఉందని , . విమానం ఎక్కినప్పుడల్లా అది కూలిపోయి చచ్చిపోతాననే భయం తీవ్రస్థాయిలో ఉండేదని చెప్పారు. విమానం గాల్లోకి ఎగిరిన తర్వాత ఆకాశంలో ఉండే గాలి వేగానికి విమానం ఎక్కడ సముద్రంలో కూలిపోతుందో లేదంటే గాల్లోనే ఎక్కడ క్రాష్ అవుతుందో అని భయపడేవాడట. ఆ కారణంగా కొన్నిసార్లు ఫ్లైట్ ఎక్కకపోయేవాడట. తొలిసారిగా 2009లో ఫ్లైట్‌లో ఆస్ట్రేలియా వెళ్లినట్టు చెప్పిన అనీల్ ఆ తర్వాత చాలా ఏళ్లు అసలు విమానం ఎక్కలేదని చెప్పారు. ఫ్లైట్ ఫోబియాతో అనేక ఇబ్బందులు పడ్డానని కాని చివరికి తనకు తానే ఆ భయాన్ని ఓవర్‌కమ్ చేసినట్లు చెప్పుకొచ్చారు. అయితే ఆ ఫోబియాని పోగొట్టుకునేందుకు గాను ఎక్కువగా పుస్తకాలు చదవడం, అసలు విమానం కూలిపోయేందుకు ఎంత శాతం అవకాశం ఉందని గూగుల్‌లో వెతికేవాడట. అయితే కూలిపోవడంకి అవకాశం 0.9 శాతం మాత్రమే అని తెలుసుకున్నాను. టర్బులైన్స్ వల్ల విమానానికి ఏదైనా ప్రమాదం జరిగితే అది క్రాష్ కాదని తెలుసుకున్నానని, ఆ తర్వా తనకు ధైర్యం వచ్చిందని అన్నారు. భయాన్ని పోగొట్టుకునేందుకు రెగ్యులర్‌గా ఫ్లైట్‌లలో ప్రయాణించినట్లు చెప్పుకొచ్చారు. కొన్నిరోజులైతే ఉదయం ఒక విమానం, సాయంత్రం ఒక విమానంలో ట్రావెల్ చేసినట్లు తెలిపారు. అలా నెమ్మదిగా ఆ ఫోబియాని అధిగమించి ఇప్పుడు హ్యాపీగా విమానం ఎక్కుతున్నట్లు దర్శకుడు అనిల్ చెప్పారు